నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 10 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 21



## పేదోడి కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
కలెక్టర్ సత్య శారదా దేవి

సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం రుచిచూసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కలెక్టర్ సత్య శారదా దేవి



2 లో



## ఉత్కంఠ...

# హస్తంలో గ్రేడ్‌లు...!

పాత , కొత్త నాయకుల గుర్తింపు

పార్టీలో మారనున్న సమీకరణాలు

పార్టీలో హాట్ టాపిక్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్: మేడం మీనాక్షి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తల నోటిలో నానుతున్న పేరు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై ఆమె దృష్టి సారించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ గా మీనాక్షి నటరాజ్ ను అధిష్టానం నియమించిన తరువాత అనేక సంచనాలకు కేంద్ర బిందువవుతున్నారని పార్టీ నేతలే పేర్కొంటున్నారు. ప్రధానంగా పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పదేళ్ల పాటు జెండా మోసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలనే సంకేతాలు ప్రస్తుతం చర్చనీయాం శంగా మారాయి. ఈ క్రమంలో ముందు నుంచి పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు హ ర్షం వ్యక్తం చేస్తుండగా మధ్యలో మిగతా 2లో..



2 లో

## గిరిజన యువకుడు దారుణ హత్య

గొడ్డలితో నరికి చంపిన దుండగులు

మద్యం మత్తులో ఘాతకం

ఆగమాగం గందరగోళం...

## కబ్జాల కాంగ్రెస్ ప్రభుత్వం

బుక్కెడు నీళ్లిచే పరిస్థితి లేదు...సంక్షేమం నిల్. సంక్షోభం ఫుల్

కెసిఆర్ లేనిది తెలంగాణ లేదు...ప్రాజెక్టులు తెలంగాణకు నీళ్లు ఆంధ్రకు

రియల్ దందాలు పర్సంటేజీ ల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత

డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



2 లో



## సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకం

పేద ప్రజల మనసు దోసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పేదల కడుపు నింపేందుకే పకడ్బందీగా సన్న బియ్యం పంపిణీ అమలు

సన్నాల సాగుకు రైతులకు అత్యధిక ప్రోత్సాహం

సన్న బియ్యం పథకాన్ని పేదలంతా వినియోగించుకోవాలి

సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే కడియం, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

ఆత్మీయంగా స్వాగతం పలికిన లబ్ధిదారు కుటుంబం

4 లో



## పేదోడి కడుపు నింపేందుకే
# సన్న బియ్యం పథకం



రాయపర్తి ఏప్రిల్ 9 (మేజర్ న్యూస్ సూర్య) : ధనిక పేద తేడా లేకుండా అందరూ కడుపునిండా అన్నం తినాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూర దృష్టితో పేదోడు సైతం కడుపునిండా అన్నం తినాలని ఉద్దేశంతో ప్రతి రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు బుధవారం మండలంలోని కొలనుపల్లి గ్రామంలోని సన్నబియ్యం లబ్ధిదారుడు చిట్యాల పెద్ద సోమయ్య రాజనర్సమ్మ దంపతుల ఇంట్లో వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ ప్రభుత్వానికి సమానమే అన్నారు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు ఈ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు గ్రామాలలో ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు వారి వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి డి సి ఓ నీరజ డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువకుడు దారుణ హత్య
### గొడ్డలితో నరికి చంపిన దుండగులు
### మద్యం మత్తులో ఘాతకం

వాజేడు, ఏప్రిల్ 9 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త టేకులగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువకుడు వాసం విజయ బాబు (28) తన సోదరుడి చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. వెంకటాపురం సిఐ బండార్ కుమార్, పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ ఇలా కథనం ప్రకారం వాసం బుల్లబ్బాయి అలియాస్ ఆకాష్ అనే వ్యక్తి మద్యం సేవించి ఇంట్లో వారితో గొడవపడి తన సోదరుడైన వాసం విజయబాబుపై ఘర్షణపడి పదునైన ఆయుధంతో దాడి చేయగా విజయబాబు తీవ్ర రక్తస్రావమై అవకారక స్థితికి వెళ్లి మరణించాడు బాగా మృతుని చిన్న తమ్ముడైన వాసం రాజేంద్రప్రసాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సంఘటనతో టేకులగూడెం గ్రామంలో విషాదఛాయలు నెలకొనడంతో పాటు గ్రామంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అనే సందిగ్ధంలో గ్రామస్తులు భయంతో హడలిపోతున్నారు.

# ఉత్కంఠ... హస్తంలో గ్రేడ్ లు...!

మొదటి పేజీ తరువాయి..

వచ్చిన వారికి ఇది మింగుడుపడని వ్యవహారంలా మారింది. తమకు స్పష్టమైనహామి ఇచ్చిన తరువాతనే తాము హస్తం పార్టీలోకి వచ్చినట్లు వారు చెబుతు న్నారు. దీంతో ఏం జరుగుతందో చూద్దామనే భావనలో వారు ఉన్నారు. ప్రధానంగా జిల్లా స్థాయి లో అనేక నామినేటెడ్ పదవులు, జిల్లా అధ్యక్షుల నిమామకం చేట్టాల్సి ఉండగా రాష్ట్ర ఇన్ చార్జ్ నిశితంగా నియోజకవర్గాల పై దృష్టి సారించడంతో పార్టీలో సమీకరణాలు మారుతు న్నాయనే వ్యాఖ్య లు వ్యక్తం అవుతున్నా యి. పార్టీలో పాత, కొత్త నాయకుల పరంగా గ్రేడ్ లు చేపడుతున్నారని రాష్ట్ర వ్యవహారాలఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ నాయకులు వ్యక్తం చేస్తుండడంతో పార్టీలో హాట్ టాపిక్ మారింది. త్వరలో జిల్లాల పరంగా ప్రత్యేక కమిటీ ద్వారా ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లుగా తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు ముందుండగా ప్రధానంగా క్షేత్ర స్థాయిలో పాత, కొత్త నాయకులకు టికెట్ల విషయంలో ఇప్పటికే వివాదం నెలకొంది. ఈ గ్రేడ్ ల విభజన తరువాత పరిస్థితి ఎలా ఉంటుందనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

### మారునున్న సమీకరణాలు...

పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ గా మీనాక్షి నటరాజ్ ను అధిష్టానం నియమించిన తరువాత పార్టీలో సమీకరణాలు మారుతున్నాయి. ప్రధానం గా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వివిధ పార్టీల నుండి ముఖ్యమైన, ద్వితీయ శ్రేణి నేతలు, నాయకులు కూడా హస్తంపార్టీలో చేరారు. కొందరికి హామి ఇవ్వగా తాము పార్టీలో చేరినట్లు పేర్కొం టున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో పాత, కొత్త నాయకుల మధ్య కొంత వైరం కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో మీనాక్షి నటరాజన్ మాటలు ప్రధానంగా పాత నాయకుల్లో ఉత్తేజం కలిగిస్తుంది. పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత తమకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదన్న నిరుత్సాహం వారిలో కనిపిస్తుండగా రాష్ట ఇన్ చార్జ్ తమకు న్యాయం చేస్తారన్న ఆశాభావం వారిలో కనిపి స్తుంది. ఇదిలా ఉంటే ఇప్పటికే క్షేత్ర స్థాయిలో నుంచి పార్టీ పరిస్థితుల పై ఆమె సొంత సర్వే ద్వారా నివేదికలు తెప్పించుకున్నట్లు పార్టీ నేతలే పేర్కొంటున్నారు.

ఈ నేపథ్యంలో పాత, కొత్త నాయ కుల మధ్య సమన్వయం చేసేందుకు ఉమ్మడి జిల్లా నేతలతో ఎలాంటి సూచనలు చెబుతా రనేది ఆసక్తికరంగా మారుతుంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి జెడ్పీటీసీ, ఎంపిటీసీ, కౌన్సిలర్లుగా పోటీ చేయాలని పలుపురు ఆసక్తి కనబర్చుతున్నారు. అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పలువురు వివిధ పార్టీ లనుండి హస్తం పార్టీలోకి రావడం తో క్షేత్ర స్థాయిలో పాత నాయకులు ఉన్న చోట వారికి కొత్త నాయ కులతో టికెట్ పరంగా పోటీ ఉంది . ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండా మోసిన తమకు న్యాయం చేయాలని పాత నాయకులు గట్టిగా డిమాండ్ చేస్తుండగా ఎంపి ఎన్నికల సందర్భంగా తమకు స్పష్టమైన హామి ఇచ్చిన తరువాతనే తాము హస్తం పార్టీలో చేరినట్లు కొత్త గా చేరిన వారు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నిర్ణయం ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో మీనాక్షి నటరాజన్ ఉద్దీపన ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారిందనే వ్యాక్యలు వ్యక్తం అవుతున్నాయి.

## ఆగమాగం గందరగోళం...
# కబ్జాల కాంగ్రెస్ ప్రభుత్వం



కురవి ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పాలన లో రాష్ట్రం ఆగమాగం గందరగోళం గా మారిందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. బుధవారం కురవి మండల కేంద్రం ఓం పంక్షన్ హల్ ల్లో జరిగిన 27 ఏప్రిల్ న ఎల్కతుర్తి లో జరగనున్న బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యకర్తల సన్నాహక సమావేశంలో కవిత పాల్గొన్నారు.ముందుగా ఇటీవల మరణించిన కురవి మండలంలోని కాకులబోడు తండా గ్రామ మాజీ సర్పంచ్ కౌసల్య భర్త గుగులోత్.కిషన్ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. అనంతరం సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రాష్ట్రం పరిస్థితి సంక్షోభం ఫుల్ సంక్షేమం నిల్ అన్న చందం గా మారిందని విమర్శించారు. తెల్లారితే కాంట్రాక్టర్ల బిల్లులు, పెర్సంటెజీలలొల్లి తప్ప ప్రజల సమస్యలను పట్టించుకునే నాథుడే లేడని ఎద్దేవా చేశారు. అనంతరం డోర్నకల్ మాజీ శాసనసభ్యులు రెడ్యానాయక్ మాట్లాడుతూ గతం లో సమైక్య రాష్ట్రం లో తెలంగాణ కు ప్రాజెక్టులు, ఆంధ్రకు నీళ్లు అన్నవిధంగా పరిస్థితులుండేవని అన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో కాళేశ్వరం నీళ్లతో పచ్చని పంటలతో రాష్ట్రం కల కల లాడిందన్నారు. నేడు గుక్కెడు నీలిచ్చే పరిస్థితి లేదని అన్నారు. సంవత్సరన్నర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. కెసిఆర్ పాలనలో రైతే రాజుగా వెలుగొంధాడని నేడు రైతాంగం అదోగతి పాలయ్యిందని అన్నారు. ఊరురా కార్యకర్తలుసభకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తోట లాలయ్య మాజీ సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాధవత్ రాజు నాయక్ బి ఆర్ ఎస్ జిల్లా యూత్ నాయకులు నాయిని నరేష్ రెడ్డి, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు నెహ్రూనాయక్, శ్రీను నాయక్, అయిలి నరహరి గౌడ్ అల్లూరి కిషోర్ వర్మ, కిన్నెర మల్లయ్య, నూతక్కి సాంబ శివ రావు, అనుబంధ సంఘాల నాయకులు బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ అధ్యక్షులు బండి దీపక్ గౌడ్, బానోత్ రమేష్, రాము ,జక్కుల సందీప్ అయిలి వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ సభకు బాజీ విరాళం.

మహబూబాబాద్ జిల్లా కురవి మండల తులస్య తండాకు చెందిన బొడ బాజి తన పెన్షన్ డబ్బుల నుండి 1000 రూపాయలు ఏప్రిల్27న జరుగనున్న 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు విరాళం గా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత కు అందజేశారు.

# పేద ప్రజలకు అండగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి రెండు లక్షల ఎల్ఓసి మంజూరు



మల్హర్, ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ సూర్య : మంథని నియోజకవర్గంలోని మల్హర్‌రావు మండలం నాచారం గ్రామానికి చెందిన సామాల లత అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహయం కోసం కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను సంప్రదించగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సామల లత కు రూ 2,00,000 ఎల్ఓసిని మంజూరు చేపించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎల్ఓసిని అందచేయడం జరిగింది. రెండు లక్షల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు సామాల లత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం సేవించిన ముగ్గురు వాహనదారులకు జైలు

వరంగల్ లీగల్: ఏప్రిల్ 9: మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనాన్ని నడిపిన రామ ఉత్తమ్, గుంజి మహేష్,కుమ్మరి రమేష్ లకు రెండు రోజుల జైలు శిక్ష, విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి ఎస్.ఫాతిమా చిన్నప్ప బుధవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో సోమవారం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు బుధవారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరంగా పేర్కొంటూ పైన పేర్కొన్న వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించగా,కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ ఆ వ్యక్తులను హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. అలాగే మోటారు వాహన చట్టం నియమ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలను నడిపిన 20 మంది వ్యక్తులకు రూపాయలు 23,900/- జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి, ఏప్రిల్ 9(మేజర్ న్యూస్ సూర్య): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంతో పాటు కొలనుపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బురహానుపల్లి గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల అభివద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివద్ధి పథంలో తీసుకెళ్తున్నారు అన్నారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది అన్నారు రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ధాన్యాన్ని





ఆరబోసుకొని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కషి చేస్తుందని అన్నారు. రైతులు ఆర్థికంగా అభివద్ధి చెందాలనే ఉద్దేశంతో సన్న వడ్లకు కింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనాతి కాలంలోనే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,డి ఆర్ డి ఏ పి డి కౌసల్య దేవి, తహసిల్దార్ ఏం శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్,ఏపిఎం కిరణ్ కుమార్, రాయపర్తి పీఏసీఎస్ ఛైర్మెన్ కుందూరు రామచంద్ర రెడ్డి,కోలన్ పల్లి పిఏసిఎస్ ఛైర్మెన్ జక్కుల వెంకట్ రెడ్డి,టీపీసీసీ మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్,మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సరికొండ కష్ణారెడ్డి,మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి,మచ్చ నీలయ్య ,కుంట రమేష్,పాల్వంచ కోటేశ్వర్,ఎండీ ఉస్మాన్,కుందూరు రామ్ రెడ్డి,నంగునూరి అశోక్,ఎండీ నయిమ్, కాంచనపల్లి వనజారాణి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

### మండల ప్రత్యేక అధికారి డి.సురేష్

గీసుగొండ ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ ల అమలును పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి డి.సురేష్ అన్నారు.గీసుగొండ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితి కార్యదర్శులు,ఫీల్ అసిస్టెంట్లతో బుధవారం రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువవికాసం, ఉపాధి హామీ పనులు,నర్సరీల నిర్వహణ,త్రాగు నీరు,పారిశుధ్యం,ప్రజపాలనలో వచ్చిన దరఖాస్తుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన కోనాయమాకుల గ్రామములో చేపట్టిన ఇండ్ల నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల పరిశిలన చేపట్టాలన్నారు. వేసవి దృశ్య త్రాగు నీటి సమస్య లేకుండా చూసుకోవాలన్నారు.జాబ్ కార్డు కలిగిన ప్రతి



కుటుంబానికి 100 రోజుల పనిదినాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వి.కృష్ణవేణీ,తహసిల్దార్ యం.డి. రియజుద్దిన్, యంపీఓ ఆడేపు ప్రభాకర్,సూపర్ డెంట్ కమలాకర్, ఎపివో చంద్రకాంత్, ఎపీయం సురేష్ కుమార్,ఈసి శ్రీలత,షాజహాన్,శేఖర్,పంచాయితి కార్యదర్శులు, టీ ఏ లు, ఫీల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఎస్బిఐ ఆర్‌సిటి సహకారంతో 13 రోజులపాటు ఉచిత శిక్షణ శిబిరం



ఏటూరు నాగారం. ఏప్రిల్ 8మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్లో ఎస్బిఐ ఆర్సిటి సహకారంతో దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగ్ శిక్షణ శిబిరం కొనసాగుతుంది. ఈ శిక్షణ శిబిరంలో 35 మంది సభ్యులతో కొనసాగుతున్న బ్యాచ్ లో ట్రైనర్ తవుడు నాయుడు శిక్షణ ఇవ్వగ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది.

### సాయిబాబా దేవాలయంలో నిరంతరం కొనసాగుతున్న సెల్ఫ్ ఎంప్లాయిమెంట్

### ఆసక్తి చూపుతున్న మహిళలు

### సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్





ఉదయము 9:30 కు ప్రారంభమైన శిక్షణ సాయంత్రం ఐదున్నర వరకు కొనసాగుతోంది. మధ్యాహ్నం ఉచిత భోజన వసతి కూడా ఏర్పాటు చేయుచున్నారు.ఈ సందర్భంగా పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో మగ్గము ,బ్యూటీషియన్ ద్వారా శిక్షణ ఇవ్వగా 105 మంది 105 మంది సాధించారు. చాలామంది షాప్స్ కూడా పెట్టుకోవడం జరిగిందని ఏటూరు నాగారం సబ్ డివిజన్ లోని మహిళలు రెండవ రోజునే ఐదు రకాల జ్యూట్ బ్యాగ్స్ కుట్టడం జరిగింది. 13 రోజులలో 18 రకాల జ్యూట్ రకాలు నేర్పించడం జరుగుతుంది.






## నేషనల్ హైవే భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 09, మేజర్ న్యూస్ సూర్య: పరకాల నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 163 భూ సేకరణ ప్రక్రియను నెలాఖరులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల నియోజకవర్గం పరిధిలో నేషనల్ హైవే కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసిల్దార్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పరిధిలో భూసేకరణ ప్రక్రియ, రైతుల భూములకు పరిహారం చెల్లింపు, తదితర వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.అదేవిధంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం అదనంగా కావాల్సిన 12.38 ఎకరాల భూ సేకరణ ప్రక్రియ, గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే భీమదేవరపల్లి, వేలేరు మండలాలకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణకు కావలసిన బడ్జెట్ అంచనా ప్రతిపాదనలను తయారు చేయాలన్నారు. అదేవిధంగా ఎల్కతుర్తి జంక్షన్ నుండి ముల్కనూర్ వైపు నిర్మిస్తున్న జాతీయ రహదారి పనుల పురోగతి గురించి జాతీయ రహదారుల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. వీటన్నింటిపై కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో పరకాల డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, జాతీయ రహదారుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

### ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా వేణుగోపాలాచారి





ములుగు రూరల్, ఏప్రిల్ 09 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా బార్అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా చక్రవర్తుల వేణుగోపాలాచారి ఎన్నికయ్యారు. బుధవారం ఎన్నికల అధికారులు దామల్ల సుధాకర్, మంద విజయ్ కుమార్ సమక్షంలో జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీని ప్రకటించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా రంగోజు భిక్షపతి, ఉపాధ్యక్షునిగా మేకల మహేందర్, కోశాధికారిగా బానోతు స్వామిదాస్, సంయుక్త కార్యదర్శిగా ఓరుగంటి రాజేందర్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శిగా రాచర్ల రాజ్ కుమార్, ఈసీ సభ్యులుగా మేకల అశోక్, రంగోజు సూర్యం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.





# సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకం

**పేద ప్రజల మనసు దోసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**పేదల కడుపు నింపేందుకే పకడ్బందీగా**

**సన్న బియ్యం పంపిణీ అమలు**

**సన్నాల సాగుకు రైతులకు అత్యధిక ప్రోత్సాహం**

**సన్న బియ్యం పథకాన్ని పేదలంతా వినియోగించుకోవాలి**

**సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే**

**కడియం, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**ఆత్మీయంగా స్వాగతం పలికిన లబ్ధిదారు కుటుంబం**

స్టేషన్ ఘ న్ పూర్, ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ సూర్య: దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రం ఎస్సీ కాలనీ లోని సన్న బియ్యం లబ్దిదారు తాటికొండ యాదమ్మ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా , అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సహ పంక్తి





భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ శ్రీమంతులు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. వినూత్న ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేసి పేద ప్రజల మనసును దోచుకున్నారని వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియాడారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని ప్రజలంతా ఈ సన్న బియాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్సహిస్తుందని, రైతులు ఈ సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని అన్నారు. సన్న రకం పండించిన వారికి క్వింటాలుకు 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం వల్లనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి , జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తమ ఇంట్లో భోజనం చేసే అవకాశం లభించిందని సన్న బియ్యం లబ్ధిదారు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల పట్ల ఉన్న ప్రేమ వల్లనే సాధ్యమైందన్నారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# నిరుద్యోగ యువతకు అద్భుత అవకాశం

**ఈనెల 26వ తేదీన భూపాలపల్లిలో మెగా జాబ్ మేళా**

**మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 09 మేజర్ న్యూస్:నిరుద్యోగ యువతకు అద్భుత అవకాశం కల్పించడం జరుగుతుందని భూపాలపల్లి నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 26వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడివోసి కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి అన్ని శాఖల జిల్లా, మండల అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఈ నెల 26న భూపాలపల్లి లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీ అండ్ ఇండస్ట్రియల్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరుకానున్నట్లు



ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేసి, జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు రెజ్యూమ్, విద్యార్హత జిరాక్సులు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.



# మారుమూల ప్రాంతాల్లో సేవలు విస్తృతం చేయాలి

### సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

### రైతులకు డ్రోన్ ల వినియోగం ఎంతో మేలు చేస్తుంది

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### అంగన్వాడీ సిబ్బందికి స్కూటీల పంపిణీ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 09 మేజర్ న్యూస్:మారుమూల ప్రాంతాల్లో సేవలు విస్తృతం చేయాలని సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు డ్రోన్ ల వినియోగం ఎంతో మేలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మారుమూల ప్రాంతాల్లో అంగన్ వాడి సిబ్బంది సేవలకు, రైతులకు ఉపయోగపడే డ్రోన్లు, వైద్య సేవల పరికరాలు జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఈసీఐఎల్ కంపెనీ సిఎస్ఆర్ నిధులు నుండి 20 ఎలక్ట్రానిక్ స్కూటీలు, 12 డ్రోన్ల పంపిణీ చేశారు. పంపిణీకి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్ వాడి సూపర్ వైజర్లు మారుమూల గ్రామాల్లో.సేవలు అందించడానికి, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం, వైద్య సేవలు సిటీ స్కాన్, ఇతర పరికరాలు ఈసిఐఎల్ సి ఎస్ ఆర్ నిధులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మారుమూలు ప్రాంతాలకు అంగన్వాడి సూపర్ వైజర్లు వెళ్ళడానికి రవాణా సౌకర్యాలు లేవని ఎలక్ట్రానిక్ స్కూటీలు కుగ్రామానికి సైతం సులువుగా వెళ్ళడానికి ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ రోజుల్లో వ్యవసాయ పనులకు కూలీలు కొరత ఉందని, ఈ ఆధునిక సాంకేతికత డ్రోన్ల వినియోగం రైతులకు చాలా ఉపయోగమని అన్నారు. రసాయన మందులు పిచికారీ సమయంలో ప్రజలు ప్రాణాలకు అపాయం ఏర్పడుతుందని, డ్రోన్లు వినియోగం ద్వారా ప్రాణాలకు ఎలాంటి అపాయం ఏర్పడదని, సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలకు సిటీ స్కాన్ ఇతర పరికరాలు ఇవ్వనున్నారని తెలిపారు. రానున్న నెల రోజుల్లో వైద్య పరికరాలు ఏర్పాటు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈసిఐఎల్ సి అండ్ ఎండి అనురాగ్ కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ స్కూటీ లు, డ్రోన్లు, వైద్య పరికరాలు మొత్తం 4 కోట్ల సి ఎస్ ఆర్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. స్కూటీలు, డ్రోన్లు వినియోగం వల్ల అంగన్వాడీ సేవలకు, రైతులకు ఉపయోగకరమని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సీపీఓ బాబు రావు, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, ఈసిఐఎల్ హెచ్ ఆర్ ఈడీ మురళీధర్, సీఎంఓ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.







### గ్రామ పాలనాధికారుల పోస్టులకు

## దరఖాస్తుల ఆహ్వానం

### కలెక్టర్ దివాకర

ములుగు సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 09 ( మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన గ్రామ పాలనాధికారుల పోస్టులకు విల్లింగ్ ఇచ్చేందుకు గాను మాజీ వీఆర్వోలు, వీఆర్ఏలు దరఖాస్తు చేసుకోవాలని, గురువారం ములుగులో మధ్యాహ్నం 3గంటలకు జరిగే అవగాహన సదస్సుకు హాజరు కావాలని కలెక్టర్ దివాకర టీఎస్ బుధవారం ప్రకటనలో సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈనెల 16లోపు గూగుల్ ఫామ్ (https://forms.gle/AL3S8r9E2-ooz9Rc7) లో దరఖాస్తు చేసుకోవాలని, స్వయంగా సంతకం చేసిన కాపీని కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు సమర్పించాలని తెలిపారు. పని స్వభావం, నియమ నిబంధనలతో పాటు ఇతర వివరాల కోసం https://ccla.telangana.gov.in వెబ్సైట్ ను సందర్శించాలన్నారు. ఆసక్తి గల మాజీ వీఆర్ఓ, వీఆర్ఏలు నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## పోషణ్ అభియాన్ - పోషణా పక్షం 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, ఏప్రిల్ 09 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చేపట్టే పోషణ్ అభియాన్ కింద పోషణా పక్షం 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, సీడీపీఓలకు పోషణ్ అభియాన్ - పోషణా పక్షం 2025 కార్యకమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుంచి 22 వరకు ఈ పోషణ్ అభియాన్ - పోషణా పక్షం 2025 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోషణా పక్షం ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. 8 నుంచి 22 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, గ్రామ, మండల స్థాయిలో సంబంధిత శాఖల సమన్వయంతో సమావేశాలు నిర్వహించాలని, ఇందులో భాగంగా అంగన్వాడీ చిన్నారుల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, రోజూ వారీగా నివేదికను అందించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీల బరువులు తీయడం, తక్కువ బరువు ఉన్న పిల్లలను ఆర్బీఎస్కే బృందాలు గుర్తించాలని, తల్లిపాల విశిష్టత, రక్తహీనత, పిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్ లపై సమావేశంలో చర్చించి, అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు చేతుల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అవగాహన కల్పించాలని, ప్రతి రోజూ పూర్తి నివేదికను సమర్పించాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, ప్రహేలిక (క్విజ్) పోటీలను నిర్వహించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, అందుకు తగ్గట్లు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, పిల్లల, మహిళా సంరక్షణపై అవగాహన కల్పించాలన్నారు. సెక్టార్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమాన్ని వైద్య, విద్యా, ఆర్బీఎస్కే లు, పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి సమన్వయంతో పని చేసి, ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం పోషణ్ అభియాన్ - పోషణా పక్షం 2025 గోడ పత్రికలను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అదే విధంగా పోషణపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, డీఏఓ రామారావు నాయక్, డీఎస్సీడీఓ విక్రమ్, డీఎంహెచ్ఓ మల్లిఖార్జున్ రావు, డీఈఓ రమేష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, పోషణ్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి, సిడిపిఓలు రమాదేవి, సత్యవాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, మిషన్ శక్తి జిల్లా కో-ఆర్డినేటర్ శారద, సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




**IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT HANUMAKONDA**

G.W.O.P.NO. 5. OF 2025

Between:

More Karthik Rep. by More Sravanthi ...Petitioner

AND

To whomsoever it may concern ...Respondents

**NOTICE**

To:

Whomsoever it may concern

It is to inform to the General Public that the above named minor petitioner through their mother Smt. More Sravanthi as guardian filed G.W.O.P.No.5 of 2025 to permit his guardian More Sravanthi to sell the land admeasuring Ac.1-00 guntas out of the total schedule mention property lying in the name of minor petitioner in order to meet the educational expenses, livelihood and other welfare necessitates of minor on the file of the Principal District Judge at Warangal vide G.W.O.P.No.5 of 2025 and the same is posted on 15-4-2025 for filing objections by anybody, therefore if anybody have any objections can file the same on 15-4-2025 at 10.30 a.m., before the Hon'ble Court. If no objections are received, the Court grants the relief as prayed for in the above G.W.O.P.,

**SCHEDULE:** Agricultural land admeasuring Ac.1-10 guntas in Sy.No.588/2 and Ac.2-15 guntas in Sy.No.560/B/1, totaling to Ac.3-25 guntas, situated at Venkatapur Village, Inavolu Mandal, Hanumakonda District, is within the following boundaries:- Boundaries of Ac.1-10 guntas in Sy. No.588/2, **EAST :** Land of More Babu Rao, **WEST :** Dameragidde Lingaji, **NORTH :** Rajoju Chary, **SOUTH :** Road.

Date: 09-04-2025

Sd/- **P. LAXMINARAYANA** Advocate,
H.No.1-7-1343, Road No.6, Advocates Colony,
Hanumakonda, T.G. Cell No. 9390105145.

# దేశంలో మరియాపురం గ్రామం పురోగతి

పంచాయతీ పురోగతి సూచికలో మరియాపురం గ్రామం

తెలంగాణ రాష్ట్రం నుండి 25 పంచాయతీలు

వరంగల్ జిల్లా నుండి మరియపురం,కొండాపూర్ గ్రామాలు

జీపీల పేర్లు వెల్లడించిన కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ

అల్లం బాలిరెడ్డి కృషికి మరో గుర్తింపు









గీసుగొండ ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ (సూర్య) : దేశంలోనైనా,రాష్ట్రంలోనైనా ఏ గ్రామాలకు ఏ పేరుతో అవార్డులు,రివార్డులు,ప్రశంసలు,గుర్తింపు ప్రకటించినా..అందులో వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మరియపురం గ్రామం పేరు ఉంటుంది.దానికి కారణం తాజా మాజీ సర్పంచ్ అల్లం బాలి రెడ్డి.2022-2023 సంవత్సరానికి గాను దేశంలో పురోగతి సాధించిన గ్రామాల పేర్లు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ విడుదల చేసింది.పంచాయతీ పురోగతి సూచికలో సూచించిన 9 అంశాలపై గ్రామాల నివేదిక రూపొందించారు.అందులో పేదరిక నిర్మూలన,పారిశుద్ధ్యం,పచ్చదనం ,పేదలకు ఉపాధి అవకాశాలు,సుపరిపాలన ఆరోగ్యం,చిన్నారులకు సౌకర్యాలు,త్రాగునీరు, మౌలిక వసతులు,స్వాలంబన,సామాజిక భద్రత వంటి అంశాల ఆధారంగా పంచాయతీల పనితీరును గుర్తించారు.దీనికోసం పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పేరుతో ఆన్ లైన్ వెబ్ సైట్ ఏర్పాటు చేసి దరఖాస్తులను ఆహ్వానించారు.దేశంలోని 29 రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి మొత్తం 2.55 లక్షల దరఖాస్తులు రాగా..2.16 లక్షల దరఖాస్తులను ఫైనల్ చేశారు.వచ్చిన దరఖాస్తులను కేంద్ర పంచాయతీరాజ్ శాఖ పరిశీలన చేసి,తొమ్మిది అంశాల ఆధారంగా అభివృద్ధిలో పురోగతి సాధించిన గ్రామాల పేర్లను విడుదల చేసింది.అందులో వరంగల్ జిల్లా నుండి మరియపురం గ్రామం 'ఏ'గ్రేడ్ సాధించింది.మరియపురం గ్రామం అభివృద్ధిలో పురోగతి సాధించడానికి కారణం తాజా మాజీ సర్పంచ్ అల్లం బాలి రెడ్డి.తాను సర్పంచి పదవి కాలంలో ఉన్నంతకాలం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసి మరియపురం గ్రామానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారు.ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు.గ్రామంలో పారిశుద్ధ్యం,పచ్చదనం,మద్యపాన నిషేధం, సొంత ఖర్చులతో గ్రామంలో మొక్కలను ఏర్పాటు చేశారు.గ్రామంలోని ప్రజలను చైతన్య పరిచి గ్రామ అభివృద్ధి కృషి చేశారు.మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం సొంతంగా రూ.కోటి వరకు ఇవ్వడంతో పాటు గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు కేంద్ర ప్రభుత్వ పథకమైన సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ లో రూ.10వేలు డిపాజిట్ చేశారు.నిర్మలాదేవి ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



## కాటారంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

కాటారం, ఏప్రిల్ 09, మేజర్ సూర్య న్యూస్: కాటారంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని భూపాలపల్లి జిల్లా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాటారం ప్రాంతం అనుకొని మండలాలు ఉన్నాయని, ఐదు మండలాల గాను 1,25,000 జనాభా ఉందని అత్యవసర పరిస్థితి ఏర్పడితే భూపాలపల్లి వంద పడకల తప్పితే హనుమకొండ లాంటి పట్టణ ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని గర్భిణీ స్త్రీలైతే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాటారం డివిజన్ లో సామాన్య పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉంటున్నారని కొన్నిసార్లు హాస్పిటల్ తరలించే లోపే ప్రాణాలు పోయే సందర్భాలు అనేకం ఉన్నాయని తెలిపారు . కాటారం కేంద్రంగా ఐసీయూ, మ్యాటర్నిటీ, డయాలసిస్ వంటి అత్యవసర విభాగాలు, 24/7 అంబులెన్స్ సేవలు ,స్థానిక యువతకు వైద్య రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా కాటారం కేంద్రంగా వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని దీనివల్ల వ్యాపార కేంద్రంగా ఈ సబ్ డివిజన్ అభివృద్ధి చెందుతుందని మంత్రి శ్రీధర్ బాబు జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు.లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 100 పడకల ఆసుపత్రి కోసం పోరాట కార్యాచరణను రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భూక్య నవీన్ ,జిల్లా ఉపాధ్యక్షులు అంబాల స్వర్ణలత, బంద్ సుజాత, గుడికందుల దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు తోట జ్ఞానేశ్వరి, బుర్ర స్వాతి, అజ్మీర సరిత ,గడ్డం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరిపై నేను చేసిన ఆరోపణలు వాస్తవమే

### టైం ఫిక్స్ చెయ్యి చర్చకు నేను సిద్ధమే

### బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్09,మేజర్ న్యూస్(సూర్య):దేవునూరు అటవీ భూములపై ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై తాను చేసిన ఆరోపణలు వాస్తవమేనని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు.బుధవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజయ్య మాట్లాడారు. కడియం శ్రీహరి వేసిన సవాళ్లను తాను,పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వీకరిస్తున్నానని తెలిపారు. కడియం నీకు ముహూర్తాల పిచ్చి ఎక్కువ కదా, ముహూర్తం నువ్వే పెట్టు అప్పుడే మాట్లాడుకుందామని వ్యాఖ్యానించారు. తాను చేసిన ఆరోపణలకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.అదేవిధంగా అధికారులను తీసుకుని కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి రావాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ నుంచి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లానని చెప్పుకునే నీవు నియోజకవర్గానికి గానీ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు గానీ ఏమైనా అభివృద్ధి పనులు చేశావా?' అని ప్రశ్నించారు. అభివృద్ధి కోసం కాదని నీ బిడ్డ రాజకీయ భవిష్యత్తు కొరకు100 కోట్లు తీసుకుని కాంగ్రెస్ పార్టీలోకి వెల్లవాని ఎద్దేవా చేశారు.ప్రభుత్వ భూముల్లో మైనింగ్ శాఖ అనుమతి లేకుండా వేలాది ట్రాక్టర్ల మట్టి తీయడం జరిగిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గమే నీకు రాజకీయ జన్మనిచ్చింది కదా జీవితాంతం ఈ నియోజకవర్గానికి గులాంగిరి చేయాలన్నారు. దేవునూరు భూముల విషయంలో సిట్టింగ్ జడ్జ్ తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా స్టాండింగ్ మాజీ చైర్మన్ మారపాక రవి,మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,గ్రామశాఖ అధ్యక్షుడు మునిగెల రాజు,మాజీ ఎంపీటీసీ కనకం స్వరూప గణేష్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పొన్నం రంజిత్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు ఇనుగాల యుగేందర్ రెడ్డి,మండల నాయకులు బంగ్లా శ్రీనివాస్,లకావత్ చిరంజీవి, గుర్రం చిట్టి బాబు, హీరాసింగ్,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారపల్లి ప్రసాద్,మండలాధ్యక్షుడు గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ యు కంగన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 09,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో నీల వీరస్వామి సుకన్య దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ యు కంగన్ హాల్ అండ్ గార్మెంట్స్ ను మాజీ ఉప ముఖ్య మంత్రి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,తిరుమల నాధ దేవస్థాన ఛైర్మెన్ నీల నర్సింహులు, మార్కెట్ డైరెక్టర్ నీల వెంకటేశ్వర్లు, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,పట్టణాధ్యక్షుడు నీల శ్రీధర్,శివునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నీల రాములు,మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్, జిల్లా నాయకులు చింత కుంట్ల నరేందర్ రెడ్డి, నీల గట్టయ్య, బూర్ల శంకర్,నీల లింగం,గోనెల వెంకన్న,గోనెల రాజయ్య, ఇల్లందుల రాజనారాయణ నీల రాకేష్ పాల్గొన్నారు.

# గ్యాస్ బండ పేదింటి గుది బండ

### కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి

### కట్టెల పొయ్యి తో వంట చేస్తూ నిరసన

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్



నర్సంపేట, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండపై పెంచిన రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతే కాకుండా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కట్టెల పొయ్యి తో వంట చేస్తూ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరరూ 50కి పెంచడం వలన గ్యాస్ ధర876 నుండి905 పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా గ్యాస్ ధరలు మోపటం దారుణమని అని అన్నారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం తగ్గుతుంటే దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు కలకోట అనిల్ ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి నాయకులు జగన్నాధం కార్తీక్, గణిపాక విలియం కేరి, బి లక్ష్మి, యాక లక్ష్మి, ఐటిపాముల వెంకన్న,పస్తం ఎల్లయ్య, సంతోష్, రవి, సాంబయ్య, నర్సింహా రాములు, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్09,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లాస్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి,ఎల్లమ్మ తల్లి గుడి మొదటి వార్షికోత్సవ వేడుకలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామస్తులు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ తల్లులను ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షు డు గౌడుగు రాజయ్య, ఆలయ చైర్మన్ పిట్టల శ్రీని వాస్, వైస్ చైర్మన్ లింగనబోయిన వెంకటేశ్వర్లు, కోశాధికారి ఇప్పగూడెం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు లింగనబోయిన అశోక్ ,ఉపాధ్యక్షుడు తోడేం గల ఐలయ్య, కార్యదర్శి అన్నేపు రాములు, లింగన బోయిన శ్రీనివాస్,మధు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలం దృష్ట్యా కార్మికులకు

# ఒక్కపూట పనికి అనుమతించాలి

### మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ కు కార్మికులు వినతి పత్రం



తొర్రూర్ ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ (సూర్య) : మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు వేసవి కాలం దృష్ట్యా ఒక్క పూట పనిని అనుమతించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి కోరారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉష్ణోగ్రత తీవ్రంగా పెరిగిన దృష్ట్య కార్మికులు ఎండ వేడితో అనారోగ్యానికి గురై ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుందని ఆవేదన చెందారు. కార్మికుల శరీరంలో నీటి నిల్వలు తగ్గిపోయి అనేక అవస్థలు పడే ప్రమాదం ఉంది, కాబట్టి వారికి ఒక్క పూట పనిని అనుమతించాలని కోరారు. ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పనివేళ ను మార్చాలని అన్నారు. ప్రతి కార్మికుడికి మజ్జిగ ప్యాకెట్స్ తో పాటు ఎండ నుండి రక్షణ పరికరాలను కార్మికులకు అందించాలని ఆయన కోరారు. ఏప్రిల్ 14 నుండి పనివేళలో మార్పులు చేస్తూ ఒక పూట పనికి అనుమతి నిస్తున్నట్టు గా మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న,జిల్లా అధ్యక్షుడు ఏర్పుల మహేందర్ యూనియన్ తొర్రూరు అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, యూనియన్ నాయకులు మార్గల మురళి, మంగళ పెల్లి యాకయ్య, మహేష్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి బిడ్డ మొదటి 1000 రోజుల వ్యవధి జీవిత కాలానికి పునాది

### ఏ సి డి పి ఓ విజయలక్ష్మి

### పోషణ్ పక్వాడ్ పక్షంలో గర్భిణీలకు బాలింతలకు అవగాహన

నెల్లికుదురు ఏప్రిల్ 9 మేజర్ న్యూస్(సూర్య) పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి 1000 రోజుల వ్యవధి వారిజీవిత కాలానికి పునాది అనిఏ సి డి పి ఓ విజయలక్ష్మి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఏసీడీపీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భం దాల్చిన రోజు నుండిబిడ్డకు రెండేళ్లు నిండే వరకు గడిచే దశ మీ బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు.పుట్టిన బిడ్డకుఆరు మాసాల వరకు తల్లిపాలు శ్రేష్ఠమనిఅన్నారు.ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పోషకవిలువలు కూడిన ఆహారాన్ని తీసుకోవాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లుఎం విజయ,ఐ పద్మ,కే పద్మ,ఎం పద్మ,టి జ్యోతి,ఏ మాధవి, చిన్నారుల తల్లులు బాలింతలు, గర్భిణీలు తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### పథకాల ఉపయోగాన్ని ప్రజలకు వివరించాలి

### బీజేపీ క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి గౌడ్



గణపురం రూరల్ ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ సూర్య:కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పథకాల ఉపయోగాన్ని ప్రజలకు వివరించాలని బీజేపీ క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి గౌడ్ అన్నారు. బుధవారం బీజేపీ మండలఅధ్యక్షుడు నవీన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ క్రియాశీల కార్యకర్తల సదస్సుకు ముఖ్య అతిథిగా బీజేపీ క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి గౌడ్ హాజరై మాట్లాడుతూ. 'గత 11 సంవత్సరాల్లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 5వ స్థానం దక్కించుకుందని కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలతో ప్రజల శ్రేయస్సుకు కృషి చేస్తోందని అన్నారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో 'గావ్ ,బస్తీ చలో' అభియాన్ నిర్వహించాలని సూచించారు.అధ్యక్షుడు నవీన్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'జై బీమ్ – జై బాపు జై రాజ్యాంగం' కార్యక్రమం ఓ దొంగ నాటకం లాంటిదని ఆయన విమర్శించారు. 'కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనేక మార్లు సవరిస్తూ. ఆయనను ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించడమే కాకుండా న్యాయశాఖ మంత్రిత్వానికి రాజీనామా చేయించేలా చేసిందని1975లో ఇందిరాగాంధీ స్వార్థానికి ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అవమానించిందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మిట్ట కుమార్, సీనియర్ నాయకులు మాధవరావు, సమ్మిరెడ్డి, పున్నం చెందర్, మంద మహేష్, ఆకుల శ్రీను, రాజ నర్సు సమ్మయ్య, నరేష్, కృష్ణ రెడ్డి, రాజశేఖర్, అశోక్, రమేష్, సంపత్, వేముల రమేష్, దేవేందర్, నరేందర్ సాయి, భిక్షపతి, మహిళా నాయకులు భారతమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి

**దేవాదులకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి**

**నేను నోటీస్ చేసిన సమస్యలు కూడా అధికారులు ఏజెన్సీలు నోటీస్ చేయకపోవడం సిగ్గుచేటు**

**స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**సమన్వయంతో అధికారులు పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ అర్బన్, ఏప్రిల్ 09 ,మేజర్ న్యూస్ సూర్య: దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఘనపూర్ (స్టేషన్) మార్కెట్ కమిటీ చైర్మన్



లావణ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ లతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాదుల ఎత్తిపోతల పథకం కింద భూసేకరణ ప్రక్రియ, పెండింగ్ పనుల పురోగతి, సాగు నీటి సరఫరాపై నీటి పారుదల శాఖ అధికారులతో క్షుణ్ణంగా చర్చించి, సమీక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యత కలిగినదని పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారానే ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సాగుకు నీరు అందుతుందని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన అని పేర్కొన్నారు. ప్రతి నెల సమీక్షిస్తూ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. మల్లన్న గండి లిఫ్ట్ -1, లిఫ్ట్-2 పనులను జులై లోగా పూర్తిచేసి, సాగు నీరు అందించాలన్నారు. డిసెంబర్ లోపు అశ్వరావుపల్లి ప్రధాన కుడి కాలువ పనులు పూర్తి కావాలని సూచించారు.ఆర్ఎస్ ఘనపూర్ నుంచి నవాబ్ పేట ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. అన్ని డిస్ట్రిబ్యూటరీస్ లలో, మైనర్ కెనాల్స్ లలో గుర్రపుడెక్క, చెత్త చెదారాలను తొలగించాలని, కెనాల్ లను బలపర్చాలని, రెగ్యులేటర్స్, షెటర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకప్పుడు ఈ ప్రాంతం తీవ్రమైన కరువు ప్రాంతమని, దేవాదుల ప్రాజెక్టు చేపట్టిన తర్వాతనే సాగుకు, తాగు నీటికి ఇబ్బందులు లేవని వెల్లడించారు. దేవాదులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పెండింగ్ పనులన్నీ వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. నీటి నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఎస్డీసీలు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, నీటి పారుదల శాఖ ఎస్ఈలు, ఈఈలు, డీఈలు, ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ ఏజెన్సీ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ

# ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్ సూర్య: వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ప్రజలకు సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వేసవిలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ తరపున జిల్లాలో 21వ తేదీన వైద్యాధికారులు, పల్లె దవాఖాన వైద్యులు, ఎంఎల్ హెచ్పీలతో జిల్లా స్థాయిలో సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. వైద్యాధికారులు పని చేస్తున్న చోట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వడదెబ్బకు గురికాకుండా నివారణ చర్యలు చేపట్టి తగిన చికిత్సకు సంబంధించిన విషయాలను కూడా వారికి అవగాహన కల్పించాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆరోగ్య సిబ్బందితో పాటు లైన్ డిపార్ట్మెంట్స్ అయినటువంటి అంగన్వాడీ, సెర్ప్ ఐకేపీ వారితో కూడా సమావేశాన్ని నిర్వహించి, ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశాలలో ఓఆర్ఎస్ పాకెట్లు అందించే విధంగా చేయడంతో పాటు షెడ్ నెట్ ద్వారా నీడ సౌకర్యాన్ని కల్పించాలని కోరినట్లు తెలిపారు. గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 6 గంటలకు వివిధ పనుల నిమిత్తం వెళ్లి 11:30 లోపు ఇంటికి వస్తే బాగుంటుందని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తల పైన తెల్లటి రుమాలు, లేకపోతే క్యాప్ లాంటివి ధరించాలని, వదులుగా ఉన్న కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. తాగునీరు అధికంగా తీసుకోవాలని కోరారు. వడదెబ్బ తగలకుండా ఆరోగ్యం పట్ల ఇటువంటి జాగ్రత్తలు పాటించాల్సిందిగా ప్రజలకి సూచించారు. ప్రతి ప్రాథమిక కేంద్రాల్లో ఇంతకు ముందు నుండి కూడా కూలర్స్ పనిచేసేలా చూస్తున్నామని, వడదెబ్బ గురైన వారు చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి వైద్య చికిత్స



అందించడంతోపాటు పాటు టెంపరేచర్ తగ్గేటట్లు కూలర్ ను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. వడదెబ్బ కారణంగా ఎవరైనా మరణించినట్లయితే తహసీల్దార్, ఎస్త్సై, డాక్టర్లతో కూడిన త్రిసభ్య కమిటీ విచారించి నివేదిక ఇస్తారని అన్నారు. ఇచ్చిన నివేదిక ను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. వడదెబ్బ కు గురైన వారికి తలనొప్పి, తీవ్రమైన జ్వరం, నాలుక ఎండిపోవటం, దాహం వేయడం, మగతా లేదా నిద్ర లాంటి స్థితి, వాంతులు, పూర్తి ఆపస్మారక స్థితిలో ఉండడంలాంటి లక్షణాలు ఉన్నవారిని వెంటనే చల్లని ప్రాంతానికి చేర్చాలని, చల్లని నీటిలో ముంచిన క్లాత్ లతో తూడవాలని సూచించారు. సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో 3లక్షలకు పైగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వడదెబ్బ బారీన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భం గా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వరంగల్ మహా నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహిన్నస్తుట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ముఖ్యమైన 42 చోట్లలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో పనిచేసే కార్మికులకు వేసవి దృష్ట్యా పనివేళల్లో మార్పు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎక్కువగా ఎండలో కార్మికులు పనిచేయకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏడీ జి. వి. భానుప్రసాద్, ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తేదార్ అహ్మద్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## టిఎస్ బిపాస్ దరఖాస్తుల పరిష్కారం లో అలసత్వాన్ని వీడాలి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**టౌన్ ప్లానింగ్ అధికారులతో**

**టిఎస్ బిపాస్ దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష**

వరంగల్ టౌన్, ఏప్రిల్ 0 9, మేజర్ న్యూస్ సూర్య: టిఎస్ బి పాస్ దరఖాస్తుల పరిష్కారం లో అలసత్వాన్ని వీడాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో టౌన్ ప్లానింగ్ అధికారులతో టిఎస్ బి పాస్ దరఖాస్తుల పరిష్కార పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భం గా టిఎస్ బి పాస్ దరఖాస్తుల పెండింగ్ పై టిపిఎస్ లు, ఎసిపిల వారిగా సమీక్షించిన కమిషనర్ మాట్లాడుతూ టీఎస్ బిపాస్ చట్టం లో నిర్దేశిత 21 రోజుల గడువులోగా ఫైల్ క్లియర్ చేయాలని స్పష్టం గా పేర్కొనడం జరిగిందని, దీర్ఘ కాలం సంబంధిత అధికారి లాగిన్ లో ఉండకూడదని ఒకవేళ ఏమైనా షార్ట్ ఫాల్ ఉంటే సంబంధిత దరఖాస్తు దారునికి సూచించాలని అన్నారు. దరఖాస్తుల పరిష్కారం లో ఎలాంటి అలసత్వం నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని తెలిపారు. 21 రోజుల గడువు ముగిసినప్పటికీ ఫైళ్లను క్లియర్ చేయని టి పి ఎస్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఇంచార్జి సిటీ ప్లానర్ ను ఆదేశించారు. ఒకవేళ దరఖాస్తు దారుడు ఏవైనా ధ్రువపత్రాలు సమర్పించని యెడల సదరు అధికారి అట్టి విషయాన్ని స్పష్టంగా పేర్కొనాలని, దానిని రిమారక్స్ కాలంలో నమోదు చేయాలని షార్ట్ ఫాల్ కు సంబంధించిన సమాచారం నమోదుకు సిటీ ప్లానర్ టి పి ఎస్ ల వారిగా ప్రో ఫార్మా తయారు చేసి అందుకు గల కారణాలను రిమారక్స్ కాలంలో నమోదు చేయాలని కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసీపీలు ఖలీల్, రజిత ,శ్రీనివాస్ రెడ్డి ఏర్షాద్ టి పి ఎస్ లు పాల్గొన్నారు

## అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాలను ప్రభుత్వమే అలంకరించాలి

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రాజమల్ల సుకుమార్



మంగపేట, ఏప్రిల్ 9, సూర్య(మేజర్ న్యూస్):బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వమే అలంకరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు మరియు ములుగు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు రాజమల్ల సుకుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో ఉన్న కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఐదు సంవత్సరాల కాలంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు జయంతి సందర్భంగా పెయింటింగ్ మరియు అలంకరణ చేయాలని డిపిఓకి ఆదేశాలు ఇచ్చి అధికారులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ సారి జరగనున్న అంబేద్కర్ జయంతికి విగ్రహాల యొక్క అలంకరణ అధికారులు చేసే విధంగా చూడాలని కోరారు.

## యువ వికాసం దరఖాస్తు గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగించాలి

### యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్




మల్హర్, ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం పథకం యొక్క చివరి తేదీని ఏప్రిల్ 30 వరకు పొడిగించాలని యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 12,13,14 వరుసగా రెండో శనివారం, ఆదివారం, అంబేద్కర్ జయంతి మూడు రోజులు ప్రభుత్వ సెలవులు ఉండడం వలన తెలంగాణలోని నిరుపేదలు, కులం ఆదాయం నివాసం సర్టిఫికెట్స్ పొందలేక పోవడం జరిగుతుందని అన్నారు. రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే అట్టడుగు వర్గాల నిరుపేదల యొక్క సమస్యను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ పథకం యొక్క గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించాలని కోరారు. గత మార్చి నెలలో ఉగాది, రంజాన్ సందర్భంగా వరుస సెలవుల దృష్ట్యా ప్రభుత్వం గడువు తేదీ పొడిగించినప్పటికి ఏప్రిల్ 12,13,14 లో సైతం సెలవులు రావడంతో నిరుపేదలు యువవికాస పథకానికి దరఖాస్తు చేయలేక పోతున్నారని తెలిపారు. ఇప్పటికే ఆదాయం,నివాసం సర్టిఫికెట్స్ కు సర్వర్ డౌన్ వల్ల సర్టిఫికెట్లు పొందలేక దరఖాస్తులు చేయలేక పోతున్నారని అన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి యువవికాసం గడువు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

### గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర



కాటారం, ఏప్రిల్ 09, మేజర్ సూర్య న్యూస్: ఏఐసీసీ, పీసీసీ, మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని ఆదివారం పేట, గుమ్మల్లపల్లి, ఒడిపిలవంచ గ్రామాలలో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ పై ప్రజలకు వివరిస్తూ గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. అమిత్ షా చేసిన వ్యాక్యాలు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చిర్ల తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, కోడి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, కొట్టే ప్రభాకర్, కొట్టే శ్రీహరి, శకుంతల, చీమల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ డి టి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ జన్మదిన వేడుకలు



గణపురం రూరల్ ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నగరంపల్లి గ్రామంలో బుధవారం ఆర్ డి టి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంపల్లి లోని నాయకపోడు ఎస్టీ కాలనీలో కాలనీవాసులు ఆర్ డి టి ప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డి టి ఆధ్వర్యంలో నిరుపేదలకు అందుతున్న సహాయ సహకారాలను ఈ గుర్తు చేసుకున్నారు. అనంతరం అనాథ పిల్లల కోసం కొంత మొత్తాన్ని ఆర్ డి టి ప్రతినిధులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సి డి సి నాయకులు పెద్ది ప్రశాంత్ మంగ గోపాల్ మంగరాజు పూజారి సాంబయ్య మేకల సాంబయ్య గుండం సుజాత పూజారి రమ్య తదితరులు పాల్గొన్నారు.





## ఫర్టిలైజర్ షాప్ వ్యాపారి పై చర్యలు తీసుకోవాలి రైతు సంఘాల డిమాండ్

గీసుగొండ (నర్సంపేట) ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ (సూర్య)నర్సంపేట మండలం బాంజీపేట గ్రామానికి చెందిన పిట్టల మల్లయ్య అనే రైతుపై గత నాలుగు రోజుల క్రితం దుర్గా షాప్ ఫర్టిలైజర్ వ్యాపారి దౌర్జన్యంగా పంటను ఎత్తుకుపోవుటకు ప్రయత్నించగా అడ్డుకున్న రైతుపై దాడి చేయడం పై రైతు సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాంజీపేట గ్రామానికి వెళ్లి బాధిత రైతుతో మాట్లాడారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్,తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి,అధ్యక్షులు బుర్ర ఆనంద్ మాట్లాడుతూ వ్యవసాయ రైతుపై దౌర్జన్యంగా దాడి చేసి దాడి చేసిన ఫర్టిలైజర్ యజమాని పై చట్టపరంగా కేసు నమోదు చేయాలని,లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు భూమా అశోక్, ఈరెల్లి రామచందర్,శివరాత్రి కుమారస్వామి,ఎలకంటి కుమారస్వామి, ఓదెల రాజయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ పై అత్యాచారం.... నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష



కాటారం (మహ ముత్తారం) ఏప్రిల్ 09, మేజర్ సూర్య న్యూస్: బాలికపై అత్యాచారం చేసిన కేసులో నేరం రుజువు కావడంతో దోషికి 20 సంవత్సరాల జైలు శిక్ష పడింది. దాంతోపాటు రు. 15వేల జరిమానా విధిస్తూ భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి పి నారాయణ బాబు బుధవారం తీర్పు చెప్పారు. మహా ముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన గొరవేణి అర్జున్ (27) అదే గ్రామానికి చెందిన ఓ బాలికను అత్యాచారం చేసినందుకు గాను అతనిపై పోక్సో చట్టం కింద పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేశారు. కేసు పై పూర్తి ఆధారాలతో కోర్టులో సమర్పించారు. నేరం రుజువు కావడంతో శిక్ష విధించారని ఎస్పీ కిరణ్ ఖారే తెలిపారు. నిందితుడికి శిక్ష విధించడంలో సమర్థవంతంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారిని, కేసు ట్రయల్ భాగంగా సాక్షలను సకాలంలో ప్రవేశపెట్టడానికి కృషిచేసిన కాటన్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డిని, సిఐ నాగార్జునరావును, ఎస్సు మహేందర్ కుమార్ ను, పి పి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు బీసీలను అభినందించారు.

# బహుజన రాజ్యాధికార సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్

గణపురం రూరల్ ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ సూర్య: బహుజన రాజ్యాధికార సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు. బుధవారం గణపురం కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీలో చేరికల కార్యక్రమానికి పొన్నం బిక్షపతి గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి వెల్పుగొండ మహేందర్ హాజరయ్యారు. చేరికలను ఉద్దేశించి పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఏకం కావాలని బహుజన రాజ్యాధికారానికి అడుగులు వేయాలని అగ్రవర్ణాల పార్టీలు చేస్తున్న రాజకీయ కుట్రలను తిప్పి కొట్టాలని సమాజంలో గౌరవం సమానత్వం పొందాలంటే రాజ్యాధికారమే మార్గమని అన్నారు అదే విధంగా భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా మురారి సదానందం భూపాలపల్లి నియోజకవర్గ కోశాధికారిగా జీడి సునీల్ గణపురం మండల అధ్యక్షునిగా ఈర్ల చిన్న మండల ప్రధాన కార్యదర్శిగా జీడి రాజేందర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.



# అంకిత భావంతో పనిచేసే ప్రతి కార్యకర్త త్యాగం వెలకట్టలేనిది



## భాజపా రాష్ట్ర నాయకులు జన్నె మొగిళి

రేగొండ, ఏప్రిల్ 09,మేజర్ న్యూస్ (సూర్య) : దేశంలో భాజపా అధికారంలో ఉందంటే అది అంకిత భావంతో పనిచేసే ప్రతి కార్యకర్త త్యాగం వల్లేనని వారి త్యాగం వెలకట్టలేనిదని భాజపా రాష్ట్ర నాయకులు జన్నే మొగిళి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో భాజపా మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యులు, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భాజపా రాష్ట్ర నాయకులు జన్నే మొగిళి, భాజపా జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జన్నే మొగిలి మాట్లాడుతూ... దేశం, పార్టీ బాగుపడాలి అంటే అంకిత భావంతో పనిచేసే కార్యకర్త త్యాగం వల్లే అని అన్నారు. దేశంలో భాజపా అధికారములో ఉందంటే కార్యకర్తల కృషి వల్లేనని వారి త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ విధంగా విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమైతూ ముందుకు వెళ్తే మండలం, జిల్లా, రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమని మొగిళి అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి సుంకరి మనోహర్, సరోత్తం రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి, పెండ్యాల రాజు, మండల ఉపాధ్యక్షులు సత్తనపెల్లి శ్రీధర్,



మండల నాయకులు బండారి రవి, జాలిగాపు రాజయ్య, శ్రీరాముల సంతోష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గాలిఫ్, గుర్రం రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు దయ్యాల కిరణ్, చావటి సంతోష్, నరహరి, కూరాకుల మల్లయ్య, శివకృష్ణ, మల్లేష్ వివిధ గ్రామాల క్రియాశీల సభ్యత్వ కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

**పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా**

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 09 మేజర్ న్యూస్: ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలని పంటలకు గిట్టుబాటు ధర కనిపించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల సమ్మిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల అవలంబిస్తున్న తీరుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేపట్టినట్లు పేర్కొన్నారు. పంటకు గిట్టుబాటు ధర, రైతు రుణమాఫీ, రైతుబంధు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి రైతుల సంక్షేమం కోసం పాటుపడకుండా నిత్యవసర ధరలు పెంచడం సరికాదని ఏద్దేవా చేశారు. ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా సమ్మిరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు గుంటి చంద్రమౌళి, పెంట రవి, రాజయ్య, రాజేందర్, నబి, కుడుదుల వెంకటేష్, నేరెళ్ల జోసఫ్, ముత్తయ్య, అఫ్జల్ పాషా పాల్గొన్నారు.

## నేడు బంగ్లాపల్లి ఫీడర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

గణపురం,రూరల్ ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బంగ్లాపల్లి శివారు 11కేవీ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో ఏఈ వెంకటరమణ తెలిపారు. ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఈ సందర్భంగా ఏఈ వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన రుణమాఫీ హామీని అమలు చేయాలి

**రాష్ట్ర రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు మంద సారంగపాణి**

**కలెక్టరేట్ ఎదుట ధర్నా**

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 09 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లాలోని రైతుల సమస్యలు పరిష్కరించాలని, రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన రుణమాఫీ హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు, రిటైర్డు ప్రొఫెసర్ మంద సారంగపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ములుగులో కలెక్టరేట్ ఎదుట రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.అమ్జద్ పాషా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ మహేందర్ జీకి వినతిపత్రం






అందజేశారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయాలన్నారు. పంటలు పండించే రైతులందరికీ రైతు భరోసా సత్వరమే చెల్లించాలని, ఫజల్ బీమాను సులభతరం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రతీ రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కేవలం రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేశారన్నారు. పాహనీ నకల్ ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు సైతం రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. ములుగు మండలం కాసిందేవిపేట, పత్తిపల్లి, పొట్లాపూర్, చిన్న గుంటూరుపల్లి, అన్నంపల్లి తదితర గ్రామాలకు రంగాయచెరువుకు వెళ్లే దేవాదుల పైపులైన్ ద్వారా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య, రైతు సంఘం నాయకులు బండి నరసయ్య, బోడ రమేష్, వెంకటస్వామి రెడ్డి, మర్రి స్వామి, ఆగబోయిన సాంబయ్య, కొయ్యడ లక్ష్మి, ఈసం మహేందర్, లక్ష్మీనారాయణ, మనోహర్, వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయండి



## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ టౌన్, ఏప్రిల్ 09 ,మేజర్ న్యూస్ సూర్య: జాబ్ మేళా నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఈ నెల 11 న వరంగల్ ఏం కే నాయుడు కన్వెన్షన్ హాల్ యందు ఉదయం 9.30 గంటల నుండి నిర్వహించనున్న జాబ్ మేళా ను విజయ వంతం చేయడానికి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశం లో కమిషనర్ సమర్ధవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ ,అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో ఈ జాబ్ మేళా ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో సుమారు 60 కంపెనీ లు పాల్గొనే అవకాశం ఉన్నందున జాబ్ మేళా లో పాల్గొనే నిరుద్యోగ యువత సంఖ్య కూడా భారీ గానే ఉండే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణం గా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మున్సిపల్ విభాగం నుండి సౌకర్యాలు కల్పించడానికి అధికారులు ఆయా విభాగాలు సమన్వయం తో పని చేయాలని పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణ మంచి నీటి సరఫరా తదితర సౌకర్యాల కల్పనలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్09,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మండలం మీదికొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బొక్కల కుమారస్వామి ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు భోదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి కొమురయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నారని, అలాగే పాఠశాలలో మౌలిక వసతులు అమ్మ ఆదర్శ పాఠశాలల ఆధ్వర్యంలో మెరుగు పరచడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత దుస్తులు,అలాగే మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఉచిత పౌష్టికాహారం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి ఫీజులు ఉండవు కావున ప్రతి తల్లి తండ్రి వారి పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అలాగే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కూడా గ్రామం నుండి ప్రయివేట్ పాఠశాలకు వెళ్ళే పిల్లల పేర్లు తెలుసుకుని వారి తల్లి తండ్రులను మోటివేషన్ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని అన్నారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య,గజ్జెల్లి రాజు, లక్ష్మారెడ్డి, ఉషారాణి, వసంత, రమ,ఎమ్మార్సీ సిబ్బంది గిరి, లవన్,రమేష్, మధ్యాహ్న భోజన నిర్వాహకులు వీరమ్మ,రాజమ్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తాటికొండలో మాల మహానాడు కమిటీ ఎన్నిక

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్09,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో తెలంగాణ మాల మహా నాడు ఆధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో తెలంగాణ మాల మహానాడు గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కమిటీ అధ్యక్షునిగా బలిజ హరీష్,ఉపాధ్యక్షునిగాబొల్లం నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా సానాది క్రాంతి రణదేవ్,కార్యదర్శిగా ఎద్దు రాజు, కోశాధికారిగా తాటి అనిల్, కార్యవర్గసభ్యులుగా పులి రవి, గునిగంటి శ్రీకాంత్, మన్యాల మహేందర్, ఉబ్బని అజయ్, గూటం శేఖర్, మ్యాకల రంజిత్, చింతపండు సురేష్, ఎద్దు కిరణ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఏప్రిల్ 14 న నిర్వహించే అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దమనుషులు బొల్లం యాదగిరి, బలిజ రాజు, స్టేషన్ ఘనపూర్ మాల మహానాడు మండల అధ్యక్షుడు మొగ్గం కృష్ణంరాజు, జిల్లా కన్వీనర్ చింతపండు చంద్రమౌళి, మన్యాల మల్లేష్, ఉబ్బని రాజు, ఎద్దు శ్రీనివాస్, మన్యాల చంద్రయ్య, మన్యాల చంద్రమౌళి, మొగ్గం సురేష్, కొండ్ర వెంకటమల్లు, రొడ్డ రాజు, బలిజ రాజు, ఎద్దు మల్లేష్, తలగంపల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ జాబ్ మేళాపై నేడు అవగాహన సమావేశం

రేగొండ/కొత్తపల్లిగోరి, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్ (సూర్య) : భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 26వ తేదీన జరిగే భూపాలపల్లి నియోజకవర్గ జాబ్ మేళా కార్యక్రమం మీద నేడు(గురువారం) ఇరు మండలాల్లో అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవోలు వెంకటేశ్వర రావు, రాంప్రసాద్ లు తెలిపారు. నేడు (గురువారం) ఉదయం 11 గంటలకు రేగొండ మండల కేంద్రంలోని రైతువేదిక లో, కొత్తపల్లి గోరి మండలంలోని చిన్నకోడెపాక గ్రామ రైతు వేదికలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఐకెపీ సీసీ లు, వివోఏ లు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్లు, పోలీసు, రెవెన్యూ సిబ్బంది హాజరగుటకు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవోలు తెలిపారు.

## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 09 మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టెవాడ సురేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో భారత జాతీయ విద్యార్థి సంఘం ఎప్పుడు ముందుంటుందని అన్నారు రాబోయే రోజుల్లో విద్యార్థులకు ప్రభుత్వానికి మధ్య వారదిగా ఉంటూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో భారత జాతీయ విద్యా సంఘం ముందుంటుందని అన్నారు.

# డిఆర్‌డిఏ శాఖ సభ్యులు సీనియర్ సిటిజనులతో సమావేశం




వరంగల్ లీగల్ :ఏప్రిల్ 9: మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్యదర్శి యం.సాయి కుమార్ డి.ఆర్.డి.ఏ. శాఖ కు చెందిన సోషల్ ఆక్టివ్ సభ్యులు సీనియర్ సిటిజన్స్ లతో సమావేశాన్ని జిల్లా న్యాయ సేవా సంస్థ భవనంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ పాల్గొని, మాట్లాడుతూ ప్రజలకు నిత్యం చేరువలో ఉండే చురుకైన వ్యక్తులు న్యాయ సేవాధికార సంస్థ లో పారా లీగల్ వాలంటీర్లుగా పని చేయుటకు ఆసక్తి చూపాలని , న్యాయ సేవాధికార సంస్థల విధులను, లక్ష్యాలను ప్రజలకు తెలియజెప్పి, ఏ పౌరుడూ న్యాయాన్ని కోల్పోకుండా పారా లీగల్ వాలంటీర్లు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు చట్టాలపై, న్యాయ సేవాధికార సంస్థ యొక్క స్కీముల పట్ల అవగాహన పెంచాలని తెలిపారు. ప్రజలకు మేలు చేయాలనే దృక్పథంతో పారా లీగల్ వాలంటీర్లుగా పనిచేయుటకు డి.ఆర్.డి.ఏ. శాఖ నుండి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి చాలామంది ఆసక్తి చూపుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్,



ఛీఫ్ లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్. సురేష్, డి.ఆర్.డి.ఏ. కార్యాలయం జి.అనిత, ఏ.సుధాకర్, వి.ప్రేమ్ రాజు, సోషల్ ఆక్టివ్ మెంబర్స్, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్లీ బర్డ్ స్కీమ్ ను సద్వినియోగం చేసుకునేలా చూడాలి



### సి డి ఎం ఏ డా.టి కే శ్రీదేవి

### రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్ లతో టెలి కాన్ఫరెన్స్

వరంగల్ టౌన్, ఏప్రిల్ 0 9, మేజర్ న్యూస్ సూర్య: ఎర్లీ బర్డ్ స్కీమ్ ను సద్వినియోగం చేసుకునేలా చూడాలని సి డి ఎం ఏ డా.టి కే శ్రీదేవి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్ లు అధికారులతో ఎర్లీ బర్డ్ స్కీమ్ అమలు పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. బల్దియా ప్రధాన కార్యాలయం నుండి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సందర్భం గా సి డి ఎం ఏ మాట్లాడుతూ ఎర్లీ బర్డ్ స్కీమ్ లో భాగం గా ముందస్తు గా ఆస్తి పన్ను చెల్లించడం ద్వారా 5 శాతం రిబెట్ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ముఖ్యం గా గత సంవత్సరం ఇట్టి స్కీమ్ ను వినియోగించుకున్న వారి పై ప్రత్యేక దృష్టి సారించి కొనసాగించేలా చూడాలని తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా 30 శాతం లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళిక బద్ధం గా వ్యవహరించి వసూళ్లు జరిపేలా చూడాలని సి డి ఎం ఏ అన్నారు. కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నగరంపల్లి లో గ్రామసభ

### తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి

గణపురం రూరల్ ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ సూర్య: నేడు గురువారం మండలంలోని నగరంపల్లి గ్రామంలో సింగరేణి భూ సేకరణకు సంబంధించిన అంశంపై నగరంపల్లి లో గ్రామసభ నిర్వహించనున్నట్లు తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 11 గంటలకు సింగరేణి సంస్థ భూసేకరణ కొసం ప్రాథమిక ప్రకటన ప్రచురించిన 38.05 గుంటలు, 26.22 గంటల విస్తీర్ణం గల భూములపై గ్రామ పంచాయతీ కార్యాలయం, నగరంపల్లి లో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని గతంలో ప్రచురించిన ప్రాథమిక ప్రకటనలు 38.05, 26.22 ఏకరరాల ప్రాథమిక ప్రకటన భూసేకరణ జాబితాలను గ్రామస్థులకు హాజరైన రైతులకు చదివి వినిపించడం జరుగుతుందని. గ్రామసభలో అభ్యంతరం ఉన్నట్లయితే వ్రాత పూర్వకంగా తెలుపాలని తాసిల్దార్ సూచించారు గ్రామ సభకు రెవిన్యూ డివిజనల్ అధికారి, భూపాలపల్లి సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్, హాజరుకానున్నట్లు సత్యనారాయణ స్వామి తెలిపారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి...



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్09,మేజర్ న్యూస్(సూర్య):కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామ శివారున చోటు చేసుకుంది.సీఐ వేణు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మీది కొండ గ్రామానికి చెందిన కోళ్ల చంద్రయ్య (60) అనేవ్యక్తి బుధవారం తన టివిఎస్ ఎక్సెల్ పై స్టేషన్ ఘనపూర్ కు వెళ్తున్నాడు.ఈ క్రమంలో స్టేషన్ ఘణపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామ శివారులో జనగామ నుంచి హన్మకొండకు వెళ్తున్న ఏపీ 36 ఏవై 6651 నెంబర్ గల కారుఢీకొట్టడంతో చంద్రయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని కొడుకు కోళ్ల రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారును అందులోని డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతునికి కొడుకు కూతురు ఉన్నారు.

## జగ్గయ్యపేటలో చిన్నారి శాన్విక రెడ్డిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్



కొత్తపల్లిగోరి(రేగొండ), ఏప్రిల్ 09, మేజర్ న్యూస్ (సూర్య) : భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామంలో ముడుపు మాధవి - చిరంజీవి రెడ్డి దంపతుల కుమార్తె చిన్నారి శాన్విక రెడ్డి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక ఘనంగా జరిగింది. కాగా ఈ వేడుకలో వారి ఆహ్వానం మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి బుధవారం రాత్రి హాజరయ్యారు. అనంతరం చిన్నారిని ఆశీర్వదించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే వెంట జగ్గయ్యపేట గ్రామ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను సమర్పించాలి



ఇనుగుర్తి, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్ (సూర్య): రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులు సంబంధిత దరఖాస్తు ఫారంను పూర్తి వివరాలతో నింపి చివరి గడువులోపు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ వద్ద సమర్పించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో జరిగిన సమీక్ష సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీలోగా అర్హులైన వారు రాజీవ్ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకొని సంబంధిత దరఖాస్తు ఫారంకు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాన్ కార్డ్, కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు, పాస్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ లను ఆన్లైన్ దరఖాస్తు కాపీతో జత చేసి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ వద్ద సమర్పించాలని అన్నారు. రేషన్ కార్డు లేని వారు ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పిస్తే సరిపోతుందని అన్నారు. దరఖాస్తు గడువులు ముగిసాక ప్రభుత్వ విధివిధానాలు ఖరారైన వెంటనే వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితాను ఎంపిక చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల ఇన్చార్జ్ ఎంపీడీవో గురిజాల హరిప్రసాద్, కేసముద్రం ఐకెపి ఎపిఎం రాజీవ్, ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం



మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ (సూర్య): డయల్ యువర్ డిఎం కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నట్లు మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం. శివ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ డిపో పరిధిలోని ప్రయాణికులు ఫోన్ ద్వారా సమస్యలు, సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు 9959226054 నంబర్ కు ఫోన్ చేసి చెప్పాలని అన్నారు. జిల్లా పరిసర ప్రజలు, ప్రయాణికులు డయల్ యువర్ డిఎం లో పాల్గొని తమ యొక్క సలహాలు, సూచనలు ఇవ్వాలని మేనేజర్ కోరారు.

# ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక





## ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
## అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులకు పండ్లు పంపిణీ
## ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు

దేవరుప్పుల ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ సూర్య: భారతదేశంలో విద్యార్థులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎన్ఎస్‌యూఐ ముందుండి పోరాటం చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఎన్ఎస్‌యూఐ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు దేశగాని హరిగోపాల్ ఆదేశాల మేరకు ఎన్ఎస్‌యూఐ దేవరుప్పుల మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ ఆధ్వర్యంలో మండలంలోని సీతారాంపురం అనాథ వృద్ధ శరణాలయంలో ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల శ్రీరాములు అనాథ వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఎన్ఎస్‌యూఐ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా పని చేస్తుందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యాసంస్థలలో అంటరానితనం, అసమానతలను పెంచి పోషిస్తోందని వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యత ఎన్ఎస్‌యూఐ పై ఉందన్నారు. మన దేశ భవిష్యత్తును రూపొందించడంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు వరికెల రతన్ జీ మైనార్టీ బీసీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మహ్మద్ గులాం రసూల్ కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు మండల నాయకులు ఓడపల్లి రవి రెడ్డిరాజుల రమేష్ దౌపటి నరసింహ బానోత్ భాస్కర్ యాకన్న ఉప్పునూతల సురేష్ ఇటుకల మహేష్ జిలుకర కిషన్ చింత ఉపేందర్ చింత మధు చింత కృష్ణ చింత ఉమేష్ ఉప్పుల సిద్దు జోగు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో జిల్లాను ముందంజలో ఉంచాలి






## -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి

మహబూబాబాద్, ఏప్రిల్.9, మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లో జిల్లాను ముందంజలో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ సెంటర్లో జరుగుతున్న ఆరోగ్య సేవలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీల నమోదు 12 వారంలో చేయాలని, గర్భిణీ స్త్రీలను మొదటి రెండు చెకప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్ లు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పంపించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ అన్ని కూడా సర్వేస్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆయుష్మాన్ ఆరోగ్యం మంది సెంటర్ లో జరిగే సేవలు అన్ని ముందంజలో ఉంచాలని, పుట్టిన దగ్గర నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ కూడా టీకాలు అందరికీ పడేలా చూడాలని, 30 సంవత్సరాల పైబడిన వారందరికీ బీపీ, షుగర్, క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు చేయించుకోనేలాగా ప్రజలలో అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరికి ఆ బా కార్డ్ అకౌంట్ క్రియేట్ చేయాలని, జిల్లాను ముందంజలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సారంగం, డిపిఎం నీలోహన, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె వి రాజు, గీత, డిడియం సౌమిత్, రాజ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగుపై అవగాహన కార్యక్రమం




మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్09, మేజర్ న్యూస్ (సూర్య): మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు అవగాహనలో భాగంగా బుధవారం కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, తొర్రూరు, దోర్నకల్, తదితర మండలాల్లో మల్బరీ సాగు పై పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు ముత్యాల రావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటల కు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేయాలని రైతులందరితో అన్నారు. మల్బరీ సాగు చేస్తూ రైతులకు 2 ఎకరాలకు 3 లక్షలు రూపాయల నికర ఆదాయం పొందుతున్నారన్నారు. మల్బరీ సాగు కు మొక్కల పై, పట్టు పురుగుల పెంపకం షెడ్ నిర్మాణం కు, స్టాండులు, మెటీరియల్ మొదలైన వాటికి 4 లక్షల వరకు రాయితీ ప్రభుత్వం కల్పిస్తుంది అని తెలిపినారు. మొక్క నాటిన నుండి పట్టు గూళ్ళు మార్కెటింగ్ వరకు రైతు లు పాటించవలసిన పలు మేలైన యాజమాన్య పద్ధతులు ను రైతులకు తెలిపినారు. రైతులు బోర్లు, బావులు క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, ఆకు కూరలు, పుదీనా, పూలు, సుగంధ ద్రవ్యాలు, మల్బరీ, మునగ, వెదురు, ఔషధ పంటలు, తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయల ఆదాయాన్ని పొందాలని తెలిపినారు. ఈ సందర్భంగా మల్బరీ విజయ గాథల కరపత్రాలను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, ఖమ్మం మరియు మహబూబాబాద్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సురేష్, బి. వెంకన్న, రాజయ్య %ద% పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# మహిళలకు కళ్యాణ లక్ష్మి,వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ

## రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టు లచ్చన్నకు గాయాలు



మరిపెడ,ఏప్రిల్ 09,మేజర్ న్యూస్(సూర్య):రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టుకు గాయాలైన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారి 563పై ఎస్బీఐ బ్యాంకు వద్ద బుధవారం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చన్న ఓ ప్రధాన పత్రికలో రిపోర్టర్ గా పని చేస్తున్నారు.అయితే జర్నలిస్టుగా పని చేస్తూ తన పత్రికను తానే స్వయంగా చందాదారులకు,ప్రభుత్వ కార్యాలయాలకు తిరిగి ప్రతి రోజు తెల్లవారుజామున వేస్తుంటారు.ఈ క్రమంలోనే బుధవారం ఉదయాన్నే పేపర్ వేసేందుకు వెళ్లగా ఎస్బీఐ బ్యాంకు సమీపంలో మునిసిపల్ కేంద్రంలోని కస్నాతండాకు చెందిన బైకుపై వస్తున్న యువకుడు అతి వేగంగా,అజాగ్రత్తగా వస్తూ లచ్చన్న బైకును వెనుక నుంచి బలంగా ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో లచ్చన్న ఎడమ భుజం విరగగా, తలకు బలమైన గాయాలయ్యాయి.ఢీ కొట్టిన యువకుడికి కూడా బలమైన గాయాలలైనట్లు స్థానికులు తెలిపారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది. నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి



గూడూరు ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ (సూర్య ): అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి అన్నారు మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందని నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేస్ రెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన పంటలను ఎమ్మెల్యే మురళి నాయక్ దృష్టికి తీసుకువెళ్లి నష్ట పరిహారం అందేలా కృషి చేస్తానన్నారు అదేవిధంగా మండలంలో నష్టపోయిన రైతుల పంటలను వ్యవసాయ శాఖ అధికారులతో బుధవారం పరిశీలన చేయడం జరిగిందని . ప్రతి రైతుకు నష్టపరిహారం తప్పకుండా అందుతుందని అదేవిధంగా ఆరబోసిన మొక్కజొన్నలు తడిసిపోవడంజరిగిందన్నారు. తడిసిన మొక్కజొన్నలను కూడా ఆరబెట్టి మార్కెట్కు తీసుకువస్తే మద్దతు ధర కల్పించేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఈఓ అలేఖ్య రెడ్డి రైతులు నరేందర్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు .

## మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను పరామర్శించిన భారాస నేతలు



నెల్లికుదురుఏప్రిల్ 9మేజర్ న్యూస్(సూర్య) మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులుబానోతు శంకర్ నాయక్ ఇటీవల అస్వస్థ కు గురి కావడంతో బుధవారం మండలంలోనిబారాస నేతలు తెలంగాణ ఉద్యమకారుడు వీరగాని మల్లేశం శంకర్ నాయక్ స్వగృహంలోఆయనను కలిసి పరామర్శించారు.త్వరగా కోలుకొని ప్రజా సమస్యలపైపోరాడాలని ఆకాంక్షించారు.పరామర్శించిన వారిలో వరిపెల్లి వెంకటేష్, మంచాలరాంమల్లు, మల్లంయాకయ్య,యాదరాజుఉన్నారు.





## డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్

దంతాలపల్లి ఏప్రిల్ 09,( సూర్య న్యూస్) మండల కేంద్రంలో బుధవారం బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అని ప్రజా సంక్షేమం కోసమే కృషి చేస్తుందని ఆయన అన్నారు అందుకే మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు, మన నియోజకవర్గంలో చాలామందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూడా అందించడం జరిగింది అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత కరెంటు అందిస్తుందని అన్నారు ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనేక ప్రజల అభివృద్ధి కొరకు కార్యక్రమాలను చేపడుతున్న గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయలేదని అన్నారు, నీ పనులు చేస్తున్న కొంతమంది సన్యాసులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాప్రతినిధులను తిడుతున్నారని అన్నారు వారికి మా మహిళా అక్క చెల్లెలు సమాధానం చెప్పాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్ అధ్యక్ష వహించగా ఎంపీడీవో వివేక్ రామ్ ఎంపీ ఓ ఆఫీసర్ పాషా ఆర్ ఐ నజీముద్దీన్ పిఎసిఎస్ చైర్మన్ స%శీ%పేట రాము మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు నాయక్, పెద్ద ముప్పారం నవీన్ రెడ్డి,మండల సమాఖ్య రమణమ్మ మండల సమైక్ అధ్యక్షురాలు మహిళా సంఘాల లీడర్లు సభ్యులు పాల్గొన్నారు ,

# అకాల వర్షానికి చేతికొచ్చిన పంట బుగ్గిపాలు





## రైతులను ఆదుకుంటామన్నఎమ్మెల్యే మురళి నాయక్.....

నెల్లికుదురు ఏప్రిల్ 9 మేజర్ న్యూస్(సూర్య) అకాల వర్షానికిఆరుకాలం కష్టపడి పంటచేతికి వచ్చే సమయానికి బుగ్గిపాలు కావడం దురదృష్టకరమనిఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.బుధవారంమండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలోఅకాలంగా కురిసిన వడగండ్ల వానకుధ్వంసమైనపంటలను మహబూబాబాద్ శాసనసభ్యులుడాక్టర్ భూక్య మురళి నాయక్ పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూఅకాల వర్షంతోద్వంసమైన వరి,మొక్కజొన్న, మామిడిపంటలలోజరిగిన నష్టాన్ని వెంటనేఅధికారులుపరిశీలించి అంచనా వేయాలనిఅన్నారు.రైతులకు జరిగిన నష్టంపై ముఖ్యమంత్రి,వ్యవసాయ శాఖ మంత్రితో చర్చించి నష్టపోయిన రైతులనుఆదుకునేందుకు కృషి చేస్తామని అన్నారు.పదేళ్లుగత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ నష్టపోయిన రైతులను ఆదుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వంలోరైతులను నష్టపోకుండా చూసుకుంటామనిభరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మండల పార్టీ అధ్యక్షులుగొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, సత్యపాల్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ తూల్లనరేందర్, ఎంపీఓ పద్మ,అగ్రికల్చర్ ఏవో యాస్మిన్,ఆర్ ఐ అబ్దుల్ రెహమాన్,గ్రామ శాఖ అధ్యక్షులు డేగల వెంకన్నముదిరాజ్,గోవర్ధన్,తూల్లవేణు,వివిధ గ్రామశాఖఅధ్యక్షులుబండపెల్లి కృష్ణ,వెంకటేష్, లింగ్య నాయక్,మద్ది రాజేష్,గంగిడి ఎల్లారెడ్డి, తూళ్ళ వెంకన్న,పంచాయతీ కార్యదర్శి యాకూబ్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త బాలాజీ నాయక్ స్వగృహంలో ముచ్చటించిన ఎమ్మెల్యే

నెల్లికుదురు ఏప్రిల్ 9 మేజర్ న్యూస్(సూర్య) మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కాంగ్రెస్ కార్యకర్త డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ స్వగృహనికి బుధవారంవెళ్లి మండలంలోని అభివృద్ధి పనులపై చర్చించారు. తొర్రూర్ పట్టణం నుండి వెళ్తుండగా మార్గమధ్యలో డిసిసి ఉపాధ్యక్షులు ఆహ్వానం మేరకు కొంతసేపు వెళ్లడంతోఎమ్మెల్యే మురళి నాయక్ తో ముచ్చటించినఅనంతరంకుటుంబ సమేతంగా ఎమ్మెల్యే కి శాలువా కప్పిసన్మానించారు. అనంతరం బాలాజీ నాయక్ మాట్లాడుతూమండలంలోని రత్తి రామ్ తండాలోఇంకా కొన్నిఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,హనుమంతు తండా కునాయకుంట తండాలలోబీటీ రోడ్డు పనులు ప్రారంభించాలనిఎమ్మెల్యే మురళి నాయక్ విన్నవించినట్టు తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వ సహకారంతోదేశంలో నలువైపుల అభివృద్ధి జరుగుతోంది-జిల్లా కార్యదర్శివెంకన్న



నెల్లికుదురు ఏప్రిల్ 9 మేజర్ న్యూస్(సూర్య) దేశంలో నలువైపులాకేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలతోఅభివృద్ధి జరుగుతుందనిభారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిచెల్పూరి వెంకన్న అన్నారు.బుధవారం మండల కేంద్రంలోనిగెస్ట్ హౌస్ లోమండల అధ్యక్షులుచందు రాజ్ కుమార్ యాదవ్అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికిముఖ్యఅతిథిగా చెల్పూరి వెంకన్న హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లను అభివృద్ధిమయం చేస్తూమామునూరు ఎయిర్ పోర్టు, అదిలాబాద్ ఎయిర్పోర్ట్ ఎన్ ఆర్ ఈజీఎస్ నిధుల కిందమండలానికి10 కోట్లు ఇవ్వడాన్ని,మోడీచేస్తున్నఅభివృద్ధిని వివరించారు.రేషన్ బియ్యంకూడప్రభుత్వం తరఫున సన్నబియ్యంఇస్తున్నారని అన్నారు.ప్రతి కష్టంతీర్చడంలోనూ,అభివృద్ధిలోనుకేంద్ర ప్రభుత్వం అయినబిజెపి ముందుంటుందని అన్నారు. ఈకార్యక్రమంలోనాయకులు పాపారావు, ముస్తఫా,దుస్సయాకయ్య,సురేష్,సుందర్,ప్రకాష్,కృష్ణ పాల్గొన్నారు.

## నీట్ వరంగల్ నుండి డాక్టరేట్ పొందిన నాయిని శాలిని రెడ్డి తన తండ్రి నాయిని ధర్మారెడ్డి ప్రోత్సాహంతోనే డాక్టరేట్





గూడూరు ఏప్రిల్ 9 మేజర్ న్యూస్(సూర్య): నీట్ వరంగల్ నుండి డాక్టరేట్ పొందిన నాయిని శాలిని రెడ్డి వివరాల్లోకి వెళ్తే గూడూరుమండలానికి చెందిన మాజీ జడ్పీటిసి నాయిని ధర్మారెడ్డి రెండవ కుమార్తె నాయిని శాలిని రెడ్డి గ్రీన్ మార్కెటింగ్ సస్టైనబుల్ కన్స్యూమెర్స్ విభాగం నుండి ఏ స్టడీ ఆన్ ద ఇండియన్ గ్రీన్ పర్చేసింగ్ బిహేవియర్ త్రీ వయా ద జనరేషనల్ కోహర్ట్ రూట్స్ అంశం మీద డాక్టర్ ఎం రవీందర్ రెడ్డి డాక్టర్ కే ఫ్రాన్సిస్ సుధాకర్ పర్యవేక్షణలో పూర్తి చేశారు దీనితో ప్లాట్లు త్రీ ఎ బి డి సి జనరల్ పబ్లికేషన్ వ్రాసి గతంలో ఇదే వరంగల్ నీట్ 2016- 18 లో మార్కెటింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో ఎంబీఏ పూర్తి చేశారు యు జె సి నీట్ 2019లో 99.23 ప్రెసెంటెల్ తో క్వాలిఫై అయ్యారు వీటితోపాటు కూచిపూడి డాన్స్ యోగ లలో బాగా శిక్షణ పొంది ఉన్నారు ఈ సందర్భంగా నాని శాలిని రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి అయిన మాజీ జెడ్పీటిసి నాయిని ధర్మారెడ్డి గతంలో గూడూరులో విద్యకు చాలా ప్రాధాన్యమిస్తూ అనేకమంది విద్యార్థుల్లో వెలుగును నింపారు ఇదే స్ఫూర్తి తను డాక్టర్ రేట్ అవ్వడానికి కారణం అయిందని ఆమె అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





చెన్నారావుపేట, ఏప్రిల్ 09,మేజర్ న్యూస్ (సూర్య):ఇచ్చిన మాట మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అమీనాబాద్ గ్రామంలో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది అని బిఆర్ఎస్ పదేళ్ల దుర్మార్గ పాలన లో ఒక్క గ్రామంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,భూమి ఉన్న రైతులకు రైతు భరోసా,భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12000/- రూపాయలు అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు, అలాగే ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభంగా మారెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠా

### - ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి
### - తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలి:విప్ ,ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్

మరిపెడ,ఏప్రిల్ 09,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మాకుల శ్రీ వేంకటశ్వర స్వామి దేవస్థాన ఉపఆలయంలో శ్రీ మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఈ నెల 7 నుంచి 9 వరకు అంగరంగ వైభవముగా నిర్వహించారు. అందులో భాగంగా ప్రధాన ఘట్టమైన మారెమ్మ తల్లి యంత్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం కన్నుల పండువగా జరిగింది. తొలి రెండు రోజులు అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, విప్,ఎమ్మెల్యే డా.జాటోతు రామచంద్రునాయక్,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు మాలోతు నెహ్రూ నాయక్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా విప్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ తల్లి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలన్నారు. మరిపెడలోని మాకుల వేంకటేశ్వర స్వామి దేవాలయం,మారెమ్మ తల్లి ఆలయం ఎన్నో ఏళు ్లగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్నాయన్నారు. అత్యధికంగా గిరిజనుల ఈ ప్రాంతన్ని సందర్శించి వారి మొక్కులను చెల్లించుకుంటారన్నారు.ఈ క్రమంలోనే వారు మారెమ్మ తల్లిని మేరామా యాడిగా కొలుస్తుంటారన్నారు.భక్త జనుల కోసం మాకుల చెరువుని మినీ ట్యాంకు బండ్ గాతీర్చిదిద్ది,



పుణ్యక్షేత్రాన్ని అన్ని విధాలా కల్పించేలా ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక చైర్మన్ నలన్ చక్రవర్తుల జగన్నాథ చార్యులు,ఆలయ ఈవో కలకోట వేణుగోపాల్,విగ్రహ దాత భూక్యా కస్నా నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, జిల్లా యువనాయకులు నూకల అభినవ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మండల నాయకులు షేక్ అఫ్జల్,బోడ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్వేతార్కను దర్శించుకున్న జిల్లా జడ్జి రమేష్ బాబు



కాజీపేట ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని స్వయంభు శ్రీ శ్వేతార్కముల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో స్థానిక జిల్లా జడ్జి రమేష్ బాబు, అనంతలక్ష్మి దంపతులు దేవాలయానికి దర్శించుకోవడానికి రాగా వీరిని దేవాలయ సిబ్బంది మర్యాదలతో పూర్ణకలశంతో స్వాగతం పలికి దేవాలయంలో ఉన్న 29 దేవతమూర్తులను వివరిస్తూ దర్శింపచేసిన అనంతరం ప్రధాన దేవాలయం దగర దేవాలయ వైదిక కార్యక్రమం నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వారికి స్వామి వారి పూజ ప్రతిని నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రము, చిత్రపటం, తీర్థ ప్రసాదము అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయంభు శ్రీ శ్వేతార్క మూల దేవాలయాన్ని దర్శించాలని చాన్నాళ్ల నుండి ఉన్న మొక్కుని నేడు తీరిందని, ఈ గణపతి దేవాలయాన్ని దర్శించుకోవడం చాలా అదృష్ట దాయకం, చాలా మహిమాన్వితమైన దేవాలయం, స్వర్గీయ అనంత మల్లయ్య సిద్ధాంతి కుమారులు అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయి కృష్ణ శర్మ లు చాలా చక్కని దర్శనము కల్పించారు. గణపతి స్వామివారి అనుగ్రహం భక్తులపై ఎల్లప్పుడూ ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, న్యాయవాదులు, పోలీస్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు. మరియు దేవాలయ అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాఠి, మనోజ్ త్రిపాఠి, హరికృష్ణ స్వామి, దేవాలయ సిబ్బంది లక్క రవి, ప్ఆర్వో మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



పెద్దవంగర, ఏప్రిల్ 9, (సూర్య న్యూస్)మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను టెక్నికల్ అసిస్టెంట్ సుధగాని యాకయ్య కూలీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఏ యాకయ్య మాట్లాడుతూ ఎండలు పెరిగిన దృష్ట్యా కూలీలు ఉదయాన్నే వచ్చి ఎండ తీవ్రత పెరిగేలోపు పని చేసుకుని ఇంటికి వెళ్లాలని , సరైన కొలతలకు పనిచేసినట్లయితే సరైన వేతనం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఎనగందుల హరీష్, సీనియర్ మేట్ లు కుమ్మరి రామ్మూర్తి, పాక అనిల్ కుమార్, కూలీలు తదితరులు ఉన్నారు.

## గర్భిణీలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి



శాయంపేట, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ సూర్య : గర్భిణీ స్త్రీలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత తెలిపారు. బుధవారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పూసల పక్షం కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి, తల్లిపాలతో శిశువులకు జరిగే మేలు గురించి వివరించారు. ఆరు నెలలు దాటిన పిల్లలకి ఇచ్చే అనుబంధ పోషకాహారం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సుష్మ, సిఏలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పద్మ, శ్రీలత, ఆయాలు, కిశోర బాలికలు, గర్భిణీ మహిళలు, బాలింత మహిళలు పాల్గొన్నారు.

## మా భూమి రథయాత్ర కరపత్రాల ఆవిష్కరణ



భీమదేవరపల్లి, ఏప్రిల్ 09(మేజర్ న్యూస్ సూర్య):ఏప్రిల్ 14న డాక్టర్ విశారాధన్ మహారాజ్ లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాలను బుధవారం మండలంలోని ముల్కనూరులో ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ మందరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ రాజ్యాధికారం కోసం ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలో రాజ్య స్థాపనకై, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వంపై ప్రజాస్వామ్య యుద్ధం చేసేందుకు డా. విశారాదన్ మహారాజ్ లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున అదిలాబాద్ జిల్లాలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ యాత్ర అదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు మూడు సంవత్సరాల మూడు నెలలు కొనసాగుతుందన్నారు. రాజ్యం, సంపద, అధికారం, భూమి అట్టడుగు అణగారిన వర్గాల ప్రజలకు సాధించేంతవరకు విశారాధన్ మహారాజ్ పోరాటం కొనసాగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రవర్ణ పేదలందరూ రథయాత్రకు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్కపల్లి గణేష్, వెంకటేష్, ప్రశాంత్, శివ, రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన డీఎంహెచ్ ఓ అప్పయ్య







శాయంపేట, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని గట్ల కానిపర్తి గ్రామం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని బుధవారం హనుమకొండ జిల్లా డిఎంహెచ్ ఓ డాక్టర్ అప్పయ్య సందర్శించారు. అనంతరం గట్ల కానిపర్తి గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మరియు పూతల భవన నిర్మాణాన్ని, వయోవృద్ధులకు ఇచ్చే హైపర్ టెన్షన్, డయాబెటిస్ మందుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం లో జరుగుతున్న పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొని ఎస్ ఏ ఎం, ఎం ఏ ఎం చిల్డ్రన్స్ గురించి తగు జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరం పెద్దకూర పాతంలో జరుగుతున్నటువంటి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణ, పల్లె దవాఖాన డాక్టర్లు, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, సిస్టర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సమస్యను పరిష్కరిస్తాం



### జాతీయ ఎస్టీ కమిషన్ నెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్

గూడూరు ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ సూర్య క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైతుల సమస్యను పరిష్కరిస్తామని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు మండలంలోని సీతానగరం గ్రామ పరిధిలోని రైతులు తమ భూములకు పట్టా పాసుబుక్కులను ఇవ్వాలని సీతానగరం రైతులు జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయగా బుధవారం రోజున ఢిల్లీ ఎస్టీ కమిషన్ కోర్టులో మాజీ జెడ్పిటిసి నాయిని ధర్మారెడ్డి రైతులు ధరాత్ కిషన్ మాలోత్ అశోక్ బానోత్ బన్సీ దుబ్బుల మంగీలాల్ మూడు సూర్య లు తమ వ్యవసాయ భూముల గూర్చి వివరించగా జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ సూచన మేరకు జిల్లా కలెక్టర్ స్పందించి 25- -4 -2025 తర్వాత ఎస్ఆర్ నాయక్ జిల్లా కలెక్టర్ సీతానగరం భూముల విషయంలో ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి 45 రోజులలో పరిష్కరిచ్చి రైతులకు న్యాయం చేస్తామని గారికి హామీ ఇచ్చారు.ఢిల్లీలో జాటోత్ హుస్సేన్ నాయక్ కి మరియు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కి సీత నగరం శివారు లోని భూముల సమస్య గురించి వివరిస్తున్న ధర్మారెడ్డి దారవత్ కిషన్ మాలోత్ అశోక్ బానోత్ బన్సి,దుబ్బ,మంగిలాల్ మరియు మూడు సూర్య హుస్సేన్ నాయక్ సూచన మేరకు కలెక్టర్ు స్పందించి 5 తరువాత హుస్సేన్ నాయక్ జిల్లా కలెక్టర్ సీత నగరం భూముల విషయంలో ఫీల్డ్ ఎంక్వైరీ చేసి 45 రోజులలో పరిష్కారించి రైతులకు న్యాయం చేస్తానని హుస్సేన్ నాయక్‌కి హామీ ఇచ్చినారు

# గర్భిణీలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి



శాయంపేట, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ సూర్య : గర్భిణీ స్త్రీలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత తెలిపారు. బుధవారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పూసల పక్షం కార్యక్రమంలో పాల్గొని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి, తల్లిపాలతో శిశువులకు జరిగే మేలు గురించి వివరించారు. ఆరు నెలలు దాటిన పిల్లలకి ఇచ్చే అనుబంధ పోషకాహారం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సుష్మ, సిఏలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పద్మ, శ్రీలత, ఆయాలు, కిశోర బాలికలు, గర్భిణీ మహిళలు, బాలింత మహిళలు పాల్గొన్నారు.

# పార్టీ సీనియర్ నాయకుడి పార్థివదేహానికి నివాళులు

### కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

### - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు

దేవరుప్పుల ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ సూర్య:దేవర్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూకట్ల సాయిలు అనారోగ్యం కారణంతో మంగళవారం మరణించాడు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మృతుడి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ గులాం రసూల్ అప్పిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కూకట్ల కొమురయ్య దావెర అనిల్ రెడ్డిరాజుల రమేష్ ఒడపల్లి రవి మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్



గనుపాక ప్రదీప్ గడ్డం మల్లయ్య కాంటురి నర్సింగరావు పులిగిల్ల అఖిల్ గ్రామ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గుట్కా పట్టివేత



తరిగొప్పుల ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ (సూర్య)నమ్మదగిన సమాచారం మేరకు ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను పోలీసులు పట్టుకున్న సంఘటన తరిగొప్పుల మండల కేంద్రంలోని తేరాల నరసింహులు కిరాణం షాప్ లో 52 అంబారు ప్యాకెట్లను వీటి విలువ 13 వేల రూపాయలు ఉంటాయని ఇట్టి వాటిని సీజ్ చేసి షాపు యజమానిపైన కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై శ్రీదేవి తెలిపారు వారు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ నిషేధిత గుట్కా అంబర్ ప్యాకెట్లు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండలంలోని కిరాణం షాపు యజమానులకు హెచ్చరించారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం
## - ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



దేవరుప్పుల ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ సూర్య:దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడిపి మల్లయ్య - విమల దంపతుల కుమారుడు అరవింద్ - లాస్య ల వివాహం బుధవారం అక్షర గార్డెన్ లో జరుగగా ఆ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ కార్యక్రమంలో వారి వెంట దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ నల్ల ఆండాలు గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడపెల్లి రవి రెడ్డిరాజుల రమేశ్ నారెడ్డి నర్సిరెడ్డి పులిపంపుల భాస్కర్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ భర్త మృతి
## పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.



కురవి ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండల, కాకులబొడు తండా మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ మంగళవారం రోజు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కాకులబోడుతండా గ్రామంలోని వారి నివాసం లో కిషన్ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను
పరామర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మన్యు ప్యాట్ని, ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను,నెహ్రూనాయక్,అల్లూరి కిషోర్ వర్మ,బాదె నాగయ్య, బద్రు, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,మహబూబాబాద్ మాజీ సర్పంచ్ నెహ్రు నాయక్,కాకుల బొడు తండా గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బద్రు,మాజీ ఉప సర్పంచ్ ఏలేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను దోచే బీఆర్ఎస్ కావాలో..
# చేయూతనిచ్చే కాంగ్రెస్ కావాలో.....






**- ఏడాదిలో ప్రజాహిత సంక్షేమం**
**- అతివలను ఆర్థికంగా బలోపేతం చేయటమే ధ్యేయం..**
**- కాంగ్రెస్తోనే పేద బతుకులకు భరోసా**
**- గత బీఆర్ఎస్ పాలనలో కార్యకర్తలకే పథకాలు..**
**- మహిళా సాధికార కాంగ్రెస్ కావాలో..**
**- బీఆర్ఎస్ కుటుంబ పాలన కావాలో మహిళలే చెప్పాలి..**
**- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్**

మరిపెడ,ఏప్రిల్ 09,మేజర్ న్యూస్()మహిళలు ఆకాశంలో సగమని,అవకాశంలో కూడా వారికి సగం వాటా కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఆడిటోరియంలో డీపీఎం శ్రీనివాస్,ఏపీఎం రాములు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి హాజరై మరిపెడ,చిన్నగూడూరు మండలా మహిళా సమైఖ్య సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే మహిళాలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాల్సిన అవసరముందన్నారు.లింగ భేదంలేకుండా ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రొత్సాహం అందిస్తే ఆ రాష్ట్రం,ఆదేశం అభివృద్ధి పరంగా,జీడీపీ పరంగా ప్రగతి సాధిస్తోందని అభిప్రాయపడ్డారు.ఈ సూత్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, రాష్ట్రంలో అన్ని వర్గాల్లో ఆర్థిక అసమానతలు తొలగాలని,మహిళలు పురుషులతో సమానంగా పోషణ బాధ్యత స్వీకరించి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకునేలా కాంగ్రెస్,సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రొత్సహిస్తోందన్నారు. అందులో భాగంగానే మహిళా సమైఖ్య సంఘాలకు వడ్డీలేరి రుణా అందించి వారు స్వయం ఉపాధి ఏర్పర్చుకునేలా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో కేవలం కార్యకర్తలకే పథకాలు, అందించి ప్రచార ఆర్భాటాలు మాత్రమే చేశారన్నారు.కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి పరోక్షంగా ఏడాదికి రూ.15వేల వరకూ చేయూతనిచ్చే పథకాలు అందిస్తోందన్నారు.ప్రజలను దోచే బీఆర్ఎస్ కావాలో.. ప్రజలకు చేయూతనిచ్చే కాంగ్రెస్ కావాలో ప్రజలే నిర్ణయించాలని అన్నారు.

**డోర్నకల్ నియోజకవర్గానికి రూ. 8కోట్లు వీఎల్ఎఆర్**

మహిళా సమైఖ్య సంఘాలకు ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించిందని,అందులో భాగంగా డోర్నకల్ నియోజకవర్గానికి రూ.8కోట్లు వడ్డీ లేని రుణాలు మంజూరైయ్యాయి.వడ్డీలేని రుణాలు మరిపెడ మండల శ్రీదుర్గ మండల సమైఖ్య 797 సంఘాలకు రూ.1.33కోట్లు, చిన్నగూడూరు మండల దాశరథి మండల 257 సమైఖ్య సంఘాలకు రూ.44లక్షలు మంజూరు చేయటం జరిగింది.అంతే కాకుండా బ్యాంకు లింకేజీ ద్వారా మరిపెడ మండలంలోని 401 సంఘాలు రూ.36.65కోట్లు లబ్ధి పొందాయి. చిన్నగూడూరు బ్యాంకులింకేజీ ద్వారా 108 సంఘాలు రూ.10.45కోట్లు లబ్ధి పొందాయి. మరిపెడ మండలంలో రివాల్యూవింగ్ మ్యాచింగ్ గ్రాంట్ 14సంఘాలకు రూ.2.10లక్షలు,మథర్ యూనిట్ ( ఇందిరా మహిళా శక్తి ద్వారా మథర్ యూనిట్ బ్యాక్ యార్డు పౌల్ట్రీ వీరారం గ్రామానికి రూ.2లక్షలు, ఇందిరమ్మ మహిళా క్యాంటిన్,సోలార్ పవర్ ప్లాంట్(అబ్బాయిపాలెం గాలివారి గూడెం వద్ద), తానంచర్ల వద్ద పెట్రోల్ బంకు (ప్రపొజల్ స్టేజ్) మంజూరయ్యాయన్నారు. చిన్నగూడురులో ఇందిరామహిళా శక్తి ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ చిన్నగూడూరు లబ్ధి పొందినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఏడాదిలో మహిళల కోసం 200యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు,రూ.500లకే సిలిండర్,21లక్షల రైతులకు రుణ మాఫీ,సన్నాలకు రూ.500ల బోనస్, మహిళలకు వడ్డీలేని రుణాలు,సోలార్ పవర్ ప్లాంట్,ఈ బస్సుల సర్వీసులు నిర్వహణకు ఏర్పాటుకు కృషి చేయటం జరిగిందన్నారు.ప్రజాపాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపైన ప్రజల చల్లని దివెనలు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,జిల్లా యువనాయకులు నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీను, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష,మండల నాయకులు షేక్ అఫ్జల్, వీసారపు శ్రీపాల్ రెడ్డి,మెంచు అశోక్,కుడితి నర్సింహా రెడ్డి, గండి వీరభద్రం,సోమన్న గౌడ్, మల్లికంటు రాజు,జర్పుల విజయ్,అలువాల ఉపేందర్, బానోతు నరేష్, జాటోతు సురేష్, ఎడ్జెర్ల పార్టీ అధ్యక్షుడు గోపి మధుసూదన్,గుండగాని వెంకన్న,దస్రు, మహబూబాబాద్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు విజయ్,మరిపెడ మండల యూత్ అధ్యక్షులు నరేష్,ఉపాధ్యక్షులు సురేష్ మరిపెడ శ్రీ దుర్గ మండల సమైఖ్య అధ్యక్షురాలు అజ్మీర వసంత శ్రీను,చిన్నగూడూరు దాశరథి మండల సమైఖ్య అధ్యక్షురాలు సదినం కల్పన, మరిపెడ సీసీలు ఆర్.రుక్మిణీ, బి.శ్రీను,జి.మంగమ్మ,జి చందులాల్,ఏ.నాగిరెడ్డి, సీసీలు కే మల్లేష్,బి. శ్రీరాములు,అకౌంటెంట్ బి. రజిత,మండల సమైఖ్య సిబ్బంది,వివిధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి రాలిన మామిడి కాయలు



ఇనుగుర్తి, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలో మంగళవారం కురిసిన అకాల వర్షానికి పంటలు దెబ్బతినడంతో ఉద్యానవన అధికారి మానస ఆదేశాల మేరకు బుధవారం ఇనుగుర్తి వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ అయ్యగారి పల్లి గ్రామంలోని పెండెం వెంకన్న అనే రైతుకు చెందిన మామిడి తోటను సందర్శించారు. కోతకురాని మామిడికాయలు,పిందెలు రాలిపోవడంతో సుమారు రెండు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని అన్నారు. నష్టం వాటిల్లిన రైతుల పంట వివరాలను జిల్లా అధికారులకు పంపించి తగిన నష్టపరిహారం అందేలా చూస్తామని అన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ



భీమదేవరపల్లి, ఏప్రిల్ 09(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలను ఎంఈఓ మారెపల్లి సునీత రాణి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మేటివ్ అసెస్మెంట్-2 (ఎస్ఏ-2) పరీక్షల ప్రక్రియను పరిశీలించారు. పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరును గురించి ఆరా తీశారు. త్రాగునీరు, టాయిలెట్స్ నిర్వహణపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్ల ప్రభావతిని అడిగి తెలుసుకున్నారు.

## గామ్ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - ఫిలిం సెన్సార్ బోర్డ్ మెంబర్ చీకటి మహేష్ గౌడ్



మరిపెడ,ఏప్రిల్ 09,మేజర్ న్యూస్(సూర్య):భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశం మరిపెడ మండల కేంద్రంలోని మరిపెడ టౌన్ అధ్యక్షులు భూక్య మంగమ్మ లింగం నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఫిలిం సెన్సార్ బోర్డ్ మెంబర్ చీకటి మహేష్ గౌడ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గామ్ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలను ప్రజలను ఆయన కోరారు. 45వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామంలో ఉన్న బిజెపి నాయకులు ప్రతి గ్రామాలలో విధులలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. అంబేద్కర్ ఉత్సవాలను ప్రతి పోలింగ్ బూతులలో ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ సింగారపు సతీష్, మరిపెడ మండలం మాజీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్,ఓ బి సి మోర్చా నియోజకవర్గ కన్వీనర్ ఆకుల హరికృష్ణ గౌడ్, గంగాధర్,జిల్లా కార్యవర్గ సభ్యులు,భాస్కర్,వెంకన్న మారబోయిన నాగరాజు, మధు తదితరులు పాల్గొన్నారు

# పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలి.




-ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపి.

-సిపిఎం పార్టీ నాయకులు గంధసిరి శ్రీనివాస్.

కురవి ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ (సూర్య):పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం పార్టీ మండల నాయకులు గంధసిరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం కురవి మండల కేంద్రం లో పెంచిన ధరలను తగ్గించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేశ ప్రజలపై గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం ఓ దుర్మార్గపు చర్య. అని ఆయన అన్నారు.కేంద్రంలో 10 సంవత్సరాల నుంచి పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై అనేక పన్నులు విధిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు. జర్మనీలో హిట్లర్ ప్రజావ్యతిరేకంగా ఒక నియంత పాలన కు సమవుజ్జిగా నేడు మోడీ పాలన చూస్తుంటే కూడా హిట్లర్ పాలన గుర్తొస్తుందని ఆయన అన్నారు. బిజెపి విద్యా వ్యతిరేక, రైతు వ్యతిరేక, కార్మికుల వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ.. కొన్ని వేల కోట్ల రూపాయలు అంబానీ,ఆదాని కార్పొరేట్ సంస్థలకు వాళ్లకి దోచిపెడుతున్నారని ఆయన అన్నారు. మతోన్మాద బీజేపీ కులం, మతం, భాష, ప్రాంతాలపేరుతో ప్రజలను రెచ్చగొడుతూదేశంలో రాజకీయం చెలాయిస్తున్నదని ఆయన అన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సిపిఎం కురవి గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణయ్య, నాయకులు బానోత్ దేవ,బానోత్ మాలు,సిరియా,నారాయణ, రవిచంద్ర, వెంకన్న,భీమా, హనుమంతు,బాబు,మురళి, గణి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే కుట్రను తిప్పికొట్టాలి



- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్



మరిపెడ,ఏప్రిల్ 09,మేజర్ న్యూస్(సూర్య):కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని దానిని మనమందరం కలిసి కట్టుగా తిప్పికొట్టాలని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వీరారం, ఉల్లెపల్లి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మాగాంధీ. భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని కేంద్రం చేస్తున్న కుట్రలను తిప్పకొట్టాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరు పరిరక్షించాలంటు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి,యువనాయకులు నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,మాజీ సర్పంచ్ రాంలాల్,మెంచ్ అశోక్, మద్దాజు వెంకన్న,బుర్ర యాదగిరి,భూక్యా తండ పార్టీ నాయకు మాలోత్ బీకు నాయక్,మాలోత్ భిక్షపతి నాయక్,జర్పుల రామన్న నాయక్,మాలోత్ కిషన్ నాయక్,జర్పుల కిషన్ నాయక్,సిరి నాయక్,బొడ్డు వెంకన్న,సురేష్,లునవత్ వెంకన్న,బొల్లం కొమురయ్య,బుర్ర నవీన్,జెట్టి రాములు,బుర్ర వెంకన్న,జర్పుల విజయ్, సైదులు,రాంచంద్రు,కొప్పుల గోపి,సోమేశ్వర్రావు,గుండె పీరయ్య,సిరినాయక్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి

పాలకుర్తి ఏప్రిల్ 09మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల శాఖ క్రియాశీల సభ్యుల సమావేశం పాలకుర్తి మండల బిజెపి కార్యాలయంలో పాలకుర్తి బిజెపి మండల అధ్యక్షుడు మారం రవి కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 06 తారీకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం నుంచి ఏప్రిల్ 22వ తారీకు వరకు అనేక కార్యక్రమాలు అంబెద్కర్ జయంతి కార్యక్రమాలు స్వచ్ఛ భారత్, గావ్ చలో బస్తీ చలో అనేక కార్యక్రమాలు గురించి ఈ కార్యక్రమంలో చర్చించడం జరిగింది,. బిజెపి మండల మరియు గ్రామస్థాయి బూత స్థాయి కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, కొడిశాల యాదగిరి, బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్,గిరిజన మోర్చ మండల అధ్యక్షులు లకావత్ రవి,బోనగిరి శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు చిక్కుడు అశోక్,బెల్లి సతీష్,యాదగిరి, కొమురయ్య,బాధావత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరుకాని ఇద్దరు వ్యక్తులకు రిమాండ్.




ఆత్మకూరు, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్ (సూర్య): కోర్టుకు హాజరు కాని ఇద్దరు వ్యక్తులకు పరకాల కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఆత్మకూరు సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆత్మకూర్ గ్రామానికి చెందిన బరుపట్ల శ్రావణ్, మస్కె నితిన్ గతంలో ఓ కేసులో నిందితులుగా ఉన్నారు.ఇద్దరు కోర్టు నిర్ధారించిన రోజుల్లో కోర్టు కు హాజరు కాకపోవడంతో వారు ఇరువురికి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా బుధవారం పరకాల మేజిస్ట్రేట్ ఇద్దరికి14 రోజులు రిమాండ్ విధించినట్లు, ఆత్మకూరు సీఐ సంతోష్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి హరీష్ నాయక్ చేయూత రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేత



కేసముద్రం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం స్టేషన్ మున్సిపాలిటీ పరిధిలో రెండు రోజుల క్రితం గాలి వాన బీభత్సంలో లక్ష్మీ నగర్ కాలనీకి చెందిన పాక కొమురమ్మ ఇల్లుపై రేకులు పూర్తిగా లేచిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్ బాధితురాలు ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ నాయక్ మాట్లాడుతూ.. మీరు అధైర్య పడకండి మీకు నేనున్న,మీకు ఏ ఆపద వచ్చిన కూడా ముందుంటా అని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ వార్డు సభ్యుడు నర్సింగం వెంకటేశ్వర్లు, మాజీ ఐదవ వార్డు సభ్యుడు తరాల వెంకన్న, కల్వల మోడల్ స్కూల్ చైర్మన్ గొట్టం లక్ష్మీనారాయణ,గొట్టం సుభాష్, నూకల చంద్రు, బోడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆశీర్వాదం



కేసముద్రం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మునిసిపాలిటీ ఎస్టి కాలనీ సబ్ స్టేషన్ తండాకి చెందిన వాంకుడోత్ దివ్య-సుక్య దంపతుల కుమార్తె కావ్య వివాహం అశోక్ తో బుధవారం జరగగా వివాహ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రవీందర్, వీర్య,రాజా లాల్ సింగ్,రమేష్ నాయక్, రవి,సురేష్, కొండేటి కళాధర్,సురేష్ గౌడ్,సహస్ర రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం





## ఐకెపి, పిపిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం - కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు శ్రీరాములు

దేవరుప్పుల ఫిబ్రవరి 09 మేజర్ న్యూస్ సూర్య:రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు శ్రీరాములు అన్నారు. బుధవారం దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం, గొల్లపల్లి, మన్ పహాడ్, ధర్మాపురం, దేవునిగుట్ట తండా, లాకావత్ తండా తూర్పు, కడవెండి, సీతారాంపురం గ్రామాలలో ఐకెపి, పిపిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని అన్నారు. గ్రేడ్-ఏ రకం (సన్నాలు) ధాన్యం క్వింటాకు రూ.2,320, సాధారణ రకం (దొడ్డు) ధాన్యం క్వింటాకు రూ.2,300 మద్దతు ధర లభిస్తుందని, సన్నరకం ధాన్యం క్వింటాల్ కు రూ.500 బోనస్ వస్తుందని పేర్కొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ఐకెపి కొనుగోలు కేంద్రాలలో అమ్మితే మద్దతు ధర లభిస్తుందని రైతులకు సూచించారు. రైతులు ఎవరు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో ముందస్తుగానే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సృజన్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు డిపిఎం కవిత ఏపీఎం వెంకట్ రెడ్డి సీసీ లు సోమనారాయణ శంకరయ్య సుదర్శనం చందన మండల సమైక్య అధ్యక్షురాలు నల్ల ఉమ సంబంధిత గ్రామాల వివోఏ లు వివో ఓబి లు మహిళా సంఘ సభ్యులు రైతులు కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు ఆయా గ్రామాల కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలి

## డి ఎం హెచ్ వో కు వినతి పత్రం అందించిన ఆశాలు

భీమదేవరపల్లి, ఏప్రిల్ 09(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త అందె స్వరూప అనారోగ్యంతో మృతి చెందిందని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ బుధవారం ఆశా వర్కర్లు, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఆధ్వర్యంలో డిఎంహెచ్వో డా. అప్పయ్యకు వినతి పత్రం అందించారు. ప్రభుత్వపరంగా స్వరూప కుటుంబాన్ని ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆశా వర్కర్లు 24 గంటలు పని చేస్తున్నారని, వైద్యారోగ్య వ్యవస్థలో కీలకమైన ఆశా వర్కర్లకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని కోరారు. ఇందులో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా నాయకులు కల్పన, యాకూబి, శ్రీవాణి, గొర్రె పుతిలి,వసంత,సరిత తదితరులు ఉన్నారు.




# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం...



## ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.. అకాల వర్షానికి దెబ్బతిన్న బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే.

కేసముద్రం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ (సూర్య):అకాల వర్షం, వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ భరోసా కల్పించారు. బుధవారం కేసముద్రం మండలం పీక్ల తండా , క్యాంపు తండా, నారాయణపురం గ్రామాల్లో వడగండ్ల వర్షంతో నష్టపోయిన వరి,మొక్క జొన్న పంటలను ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు నష్టపరి హారాన్ని అందించేందుకు కృషి చేస్తానన్నారు. దెబ్బతిన్న మొక్కజొన్న, వరి, పంటలను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు.అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులు అధైర్య పడ వద్దని అండగా ఉంటానని ఎమ్మె ల్యే డా. మురళీ నాయక్ భరోసా ఇచ్చారు. పీక్ల తండా గ్రామపంచాయతీ వాచ్య తండాలో అకాల వర్షానికి దెబ్బతిన్న ఇండ్లను,బాధిత కుటుంబాలను పరిశీలించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ సోసైటీ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి దయాకర్, మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న,డైరెక్టర్ గుగులోత్ వీరన్న నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, జిల్లా యూత్ నాయకులు గుగులోత్ నరేష్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగుపై అవగాహన




కేసముద్రం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ (సూర్య):మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు అవగాహనలో భాగంగా బుధవారం కేససముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, తొర్రూరు, డోర్నకల్, తదితర మండలాల్లో మల్బరీ సాగు పై పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు ముత్యాల రావు అద్యక్షతన అవగాహన కార్యక్రమం కేసముద్రం మండలం వేంకటగిరి గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన వన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటలకు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేయాలని రైతులందరితో అన్నారు. మల్బరీ సాగు చేస్తూ రైతులకు 2 ఎకరాలకు 3 లక్షలు రూపాయల నికర ఆదాయం పొందుతున్నా రన్నారు. మల్బరీ సాగు కు మొక్కల పై, పట్టు పురుగుల పెంపకం షెడ్ నిర్మాణం కు, స్టాండులు, మెటీరియల్ మొదలైన వాటికి 4 లక్షల వరకు రాయితీ ప్రభుత్వం కల్పిస్తుంది అని తెలిపారు. మొక్క నాటిన నుండి పట్టు గూళ్ళు మార్కెటింగ్ వరకు రైతులు పాటించవలసిన పలు మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు తెలిపారు. రైతులు బోర్లు, బావులు క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, ఆకు కూరలు, పుదీనా,పూలు, సుగంధ ద్రవ్యాలు, మల్బరీ, మునగ, వెదురు, ఔషద పంటలు, తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయాన్ని పొందాలని తెలిపినారు.ఈ సందర్భంగా మల్బరీ విజయ గాథల కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం, మహబూబాద్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సురేష్, బి.వెంకన్న, రాజయ్య, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## కోమటిపల్లి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ అభయ ఫౌండేషన్ కోచింగ్ కు ఎంపికైన ముగ్గురు విద్యార్థుల

కేసముద్రం,ఏప్రిల్ 9 ,మేజర్ న్యూస్ (సూర్య):హైదరాబాద్ లో సోమవారం జరిగిన అభయ ఫౌండేషన్ వారి లెవల్-2 పరీక్ష రాసిన కూకట్పల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు మేరుగు సంజన,గోసుల ప్రత్యూష ,
పోలేపాక చరణ్ ఉత్తీర్ణత సాధించారని, వీరికి అభయ ఫౌండేషన్ వారు నెలరోజుల పాటు ఇబ్రహీంపట్నం (హైదరాబాద్) లో ఫ్రీ కోచింగ్ అందివ్వనున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా సెలెక్ట్ కాబడిన 60 మంది విద్యార్థులలో మహబూబాబాద్ జిల్లా నుంచి ఒకే పాఠశాల నుంచి పరీక్ష రాసిన ముగ్గురు సెలెక్ట్ అయిన ఒకే ఒక పాఠశాల కోమటిపల్లి జడ్పీ హైస్కూల్ అని,ఇందుకు గాను విద్యార్థులను అభినందిస్తూ,కోచింగ్ తరువాత మంచి ర్యాంకులు సాధించి వారి బంగారు భవిష్యత్తుకు వారే పునాదులు వేసుకుంటారని ఉపాధ్యాయులు తెలిపారు.ఉపాధ్యాయులు ఇక్కడ అందించిన విద్య పర్యవసానాలతోనే వారు అక్కడ పోటీలో నెగ్గుకు రాగలిగారు కావున అందుకు కారణమైన ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మహాలక్ష్మి ట్రేడింగ్ కంపెనీలో చోరీ

### రూ.9,60000 ల నగదు చోరీ..

### కేసు నమోదు..

కేసముద్రం,ఏప్రిల్ 9 ,మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని మహాలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ లోకి మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి రూ.9,60000 లు నగదు దొంగిలించినట్లు సదరు ట్రేడింగ్ కంపెనీ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## కొనసాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్ర




భీమదేవరపల్లి, ఏప్రిల్ 09(మేజర్ న్యూస్ సూర్య):జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర భీమదేవరపల్లి మండలంలో కొనసాగుతుంది. బుధవారం మండలంలోని గట్లనర్సింగాపూర్, బొల్లోనిపల్లి, రాంనగర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గూల్ల పూర్ణచందర్, బొల్లి సుమన్, సయ్యద్ భాష ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కొనసాగించారు. పాదయాత్ర ప్రారంభించే ముందు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా ప్రవర్తిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉందని, బిజెపి కుట్రలను సాగనివ్వబోమని అన్నారు. అంబేద్కర్, గాంధీజీల స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, పొన్నాల మురళి, నాయకులు గజ్జల రమేష్, జక్కుల అనిల్, బొల్లంపల్లి కాంతారావు, అంబాల రాజకుమార్,దస్తరి శ్రావణ్ కుమార్, రంగు మణిదీప్, మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు బియ్యం, నగదు పంపిణీ



కేసముద్రం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ (సూర్య)కేసముద్రం మండలంలోని పీక్లా తండా శివారు బోడగుట్ట తండా ఆవాసంలో ఇల్లు కూలి నిరాశ్రయులైన రెండు కుటుంబాలకు అక్కడి పాఠశాల ఉపాధ్యాయులు బియ్యం, నగదు పంపిణీ చేశారు. గాలి దుమారంతో రేకుల ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన గుగులోతు కల్పన, బానోతు సురేష్ కుటుంబాలకు ఒక్కొక్కరు 25 కిలోల చొప్పున 50 కిలోల బియ్యం ప్రధానోపాధ్యాయులు డి.వి. రమణ తల్లి ధర్మపురి ప్రమీల జ్ఞాపకార్థం అందించారు. అలాగే నగదు రూ.516 లను ఉపాధ్యాయుడు గనె యాదగిరి తాత్కాలిక అవసరాల కోసం అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గుగులోతు నీల, గ్రామ కారోబార్ గుగులోతు నరేష్,రావుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీ.పీసీసీ లీగల్ హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ డిపార్ట్ మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా తీగల రాజేష్..



సంగెం,ఏప్రిల్09( మేజర్ న్యూస్ సూర్య ):టీ.పీసీసీ లీగల్ హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ డిపార్ట్ మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా హైకోర్టు న్యాయవాది తీగల రాజేష్ నియమితులయ్యారు.ఈ మేరకు టీపీసీసీ లీగల్ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ బుధవారం తన కార్యాలయంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు.ఉన్నత న్యాయస్థానంలో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీగల రాజేష్ సేవలను గుర్తించి నియమించినట్లు ఆయన తెలిపారు.తన పై నమ్మకంలో బాధ్యతలు అప్పగించడం పై కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ,రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మంత్రులు కొండా సురేఖ,సీతక్క,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

## (టియుడబ్ల్యూజే)వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పులి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక




సంగెం,ఏప్రిల్09( మేజర్ న్యూస్ సూర్య ):తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్,ఇండియన్ జర్నలిస్టు యూనియన్ అనుబంధ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా సంగెం మండల కేంద్రానికి చెందిన పులి రమేష్ ఎన్నికైనారు.గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన జర్నలిస్టు ఎన్నికల్లో జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఈ సందర్భంగా పులి రమేష్ మాట్లాడుతూ..నా ఎన్నికకు సహకరించిన జర్నలిస్టు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన రమేష్ ను జర్నలిస్టు మిత్రులు అభినందించారు

# బిజెపి ఆవిర్భావ దినోత్సవాల సందర్భముగా కేసముద్రం లో మండల స్థాయి సదస్సు...



కేసముద్రం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ (సూర్య):భారతీయ జనత పార్టీ జాతీయ,రాష్ట్ర శాఖల ఆదేశాలమేరకు "బిజెపి ఆవిర్భావ దినోత్సవాల సందర్భముగా కేసముద్రంలో బుధవారం మండల స్థాయి సదస్సు బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గడ్డం అశోక్ కుమార్ మాట్లాడుతూ గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంచి సీట్లు, ఓట్లతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో అధికార పార్టీకి ధీటుగా సీట్లను సాధించి, ఈ మద్య వరుసగా జరిగిన ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలను కైవసం చేసుకొని ప్రత్యామ్నాయ పార్టీగా ఎదిగామని గుర్తు చేశారు. త్వరలో రానున్న మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికలు పురస్కరించుకొని గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఎన్నికలపరంగా , సంస్థాగతంగా బిజెపి అభివృద్ధి పాటుపడాలని ఆయన కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.పార్టీ బలహీనంగా ఉన్నచోట మరింత కష్టపడిపని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు ముఖ్యవక్తగా విచ్చేసిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 2014 లో బాధ్యతలను స్వీకరించిన అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి చేసిన తొలి ఉపన్యాసంలో 'స్వచ్ఛ భారత్' గురించి మాట్లాడినప్పుడు అనేకమంది నవ్వుకున్నారే తప్ప దేశాభివృద్ధికి అది తొలి అడుగు అని భావించలేదని, ఊహించలేదని అన్నారు. అభివృద్ధి చెందుతున్న, కనీస మౌలిక సదుపాయాలు లేని దేశంగా భారత్‌కు ప్రపంచంలో ఉన్న ఇమేజ్‌ను చెరిపివేసి, అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిపేందుకు ఇదే మొదటి చర్య అవుతుందనుకోలేదని తుంపిల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ నుంచి గ్రామాలలో బహిరంగ మలవిసర్జన వరకు అసలు రాజకీయ, ఆర్థిక అంశాలనే భావన కూడా మన రాజకీయ పార్టీలకు అప్పటివరకూ లేదని,దేశాన్ని అభివృద్ధి పట్టాలను ఎక్కించి, దానిని వికసిత భారతమనే గమ్యానికి చేర్చేందుకు ఇది తొలి యత్నం జరిగిందని అన్నారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు, మొత్తంగా దేశంలోని ప్రతి పౌరుడు కడుపు నింపుకుని,ఆత్మగౌరవంతో జీవించేందుకు జరుగు తున్న ప్రయత్నాలను మనందరం తెలుసుకోవలసిందే అని ప్రధాని మోడీ చెప్పిన మాటను గుర్తుకు చేసుకోవాలని ఆయన అన్నారు .భౌతిక సంపద, సాంస్కృతిక, ఆధ్యా త్మికతల పరంగా అంబరాన్ని చుంబించిన భారత దేశాన్ని తిరిగి సుప్రతిష్టం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రూపొందించిన సంకల్ప పత్రమే 'వికసిత భారత్' 2047 , సంపన్న దేశం లేదా దేశ సౌభాగ్యం అన్నది కేవలం నినాదం కాదని, సామాజిక పరివర్తనలు,సాంకేతిక ఆవిష్కరణలు, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపాలనే కృషికి చుక్కాని మన ప్రధాని తీసుకున్న ఈ వికసిత భారత్ సంకల్పం అని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది తుంపిల్ల శ్రీనివాస్ కార్యకర్తలకు దిశా నిర్దేశనం చేసారు . ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచే సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేసారు . దేశంలో అత్యంత నిరుపేదలను కూడా దృష్టిలో పెట్టుకుని, అవి వారికి ఏదో ఒకరకంగా లబ్ధి చూకూర్చేలా పథకాలు రూపొందించి అమలు చేశారని, అంతర్జాతీయ స్థాయిలో దేశ హెూదానే మార్చివేసేలా ప్రధాని అమలు చేసిన పథకాలు గ్రామీణ విద్యుదీకరణ, జీఎస్‌టి, స్టార్ట్ అప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన ( ప్రస్తుత సన్నబియ్యం) పథకం కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం అని ఇంకా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం లోని బిజెపి ,మిత్ర పక్షాల ప్రభుత్వ ఘనతేనని వాటి ని బిజెపి శ్రేణులు ప్రజలకు వివరించి ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యపు ప్రచారాన్ని తిప్పికొట్టాలని తుంపిల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలు, 66 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 9 నెలల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందని , కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న బియ్యం పేరుతో రాజకియ పబ్బం గడుతూ అబద్దాలను ప్రచారం చేస్తున్నదని అన్నారు . పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తరహాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ఆ దిశగా అన్ని గ్రామాల బిజెపి అధ్యక్షులు, కార్యదర్శులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు క్రియశీల సభ్యులు వివిధ మోర్చాల ప్రధాన భాద్యులు, ప్రతినిధులు,బిజెపి శ్రేణుల కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసారు, అదేవిదముగా పసల్ భీమ (పంట భీమ) పథకమును రాష్ట్రము లో అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి బోగోజు నాగేశ్వర చారి కన్వీనర్ గా వ్యహరిచగా, కో కన్వీనర్ చలగోల వెంకటేష్, జాటోత్ నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి రామడుగు వెంకటా చారి, మండల ప్రధాన కార్యదర్శులు బోనగిరి ఉపేందర్, గాంతి వెంకట్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు వేముల సతీష్ రెడ్డి, మండల నాయకులు మల్యాల రాములు,పూర్ణకంటి భాస్కర్, పోలేపల్లి సంపత్ రెడ్డి,భాష మూడవత్ అశోక్,జంగిటి అనిల్, బానోత్ రమేష్, బెజ్జం సురేష్, పల్స రవీందర్ గౌడ్, భూక్య వరుణ్, గుగులోతు జీవన్, భూక్య బాలాజీ, మూడవత్ అశోక్, కసొజు కృష్ణమాచారి, మహిళ మోర్చా నాయకురాలు చంద్రకళ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రక్షణకు పోరాడుదాం

## అయిప్సో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్ పిలుపు




హనుమకొండ , ఏప్రిల్ 09 మేజర్ న్యూస్ సూర్య, భారతదేశంలో ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీ కరణ విధానాలతో కేంద్ర పాలకులు తమ ప్రజా వ్యతిరేక పాలన విధానాల ద్వారా ,భారత జాతిని ,భారత రాజ్యాంగాన్ని, ప్రమాద పరిస్థితుల్లోకి తీసుకెళ్తున్నారని, ఈ ప్రమాదకరమైనటువంటి పరిస్థితుల నుండి దేశాన్ని, ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని కాపాడుకోవడానికి దేశంలో ప్రజాస్వామ్య వాదులంతా రాజకీయా లకు అతీతంగా ముందుకు రావాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం తెలంగాణ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే.వి.ఎల్. పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..దేశాన్ని రక్షించుకుందామని జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన ఏఐపిఎస్ఓ సమావేశం కెవిఎల్ మాట్లాడారు. సూరత్ లో జరిగిన అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ కమిటీ సమావేశం పిలుపుమేరకు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం, శిలాఫలకం మీద చెక్కబడిన రాజ్యాంగం పీఠిక ముందు శాంతి సంఘీభావ సంఘం నాయకులు" సేవ్ నేషన్ -సేవ్ కాన్స్టిట్యూషన్" నినాదాలు రాయబడిన బ్యానర్ ను పట్టుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయిప్సో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవిఎల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం సాధన కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నాడు భగత్ సింగ్ ,రాజగురు, సుఖదేవ్, మరియు కమ్యూనిస్టులు, అభ్యుదయవాదులు, స్వాతంత్ర సమరయోధులు, ఎనలేని త్యాగం చేశారని వారి త్యాగాలు వృధా కాకూడదని తెలిపారు.నాటి స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో ఆ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని, అన్నారు. కేంద్రంలో ,దేశంలో శాస్త్రి యమైన ఆలోచనలను, సమ భావన ఆలోచనలు విస్మరించి కాషాయకరణ దేశం చేయటానికి కానీ ఈ దేశ ప్రజలంతా భారతదేశాన్ని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల దేశంలో అసహనం మూక దాడులు మత విద్వేషాలు హెచ్చరిల్లిపోతున్నాయని ఇది దేశ ప్రజల ఐక్యతను దెబ్బతిస్తుందని తెలిపారు.అయిప్సో జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి నేదునూరి రాజమౌళి, మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ పరిపాలన కాలంలో దేశంలో అంతరాలు పెరిగిపోతున్నాయన్నారు .పేదలు మరింత పేదలుగా తయారవుతున్నారని, రాజ్యాంగ ఫలాలు పేదలకు అందడం లేదని తెలిపారు. జిల్లా కార్యదర్శి మేడిపల్లి శోభన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, మానవ హక్కుల రక్షణ నేటి తరం మీదనే ఉన్నదని అన్ని వర్గాల ప్రజలు సమైక్యంగా ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో దొమ్మాటి ప్రవీణ్ కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరస్వామి, ఉపాధ్యక్షులు నిధి, శాంతి సంఘీభావ సంఘం నాయకులు శ్రీనివాస్, మంచాల రమాదేవి, వెంకట రాజం, సూర్యం, మధ్యల ఎల్లేష్, నాగరాజు, పల్లేరు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.